RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 277, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 11 - జనవరి - 2026 , వెల రూ.5/-

# న్యాయస్థానాలు వద్దు.. కూర్చుని చర్చిద్దాం

- మనమే పరిష్కరించుకుందాం
- జల వివాదాలకు శాశ్వతంగా స్వస్తి చెబుదాం
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు నీటి అంశాలపై రాజకీయాలు మానుకోవాలని హితవు



హైదరాబాద్: 'తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను శాశ్వతంగా పరిష్కరించుకుందాం.. ఈ అంశాలపై పంచాయితీలు, న్యాయస్థానాలు వద్దు.. మనమే కూర్చుని చర్చిద్దాం' అని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిగతా..2లో



## ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

- ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ.కోటి ప్రమాద బీమా
- ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

హైదరాబాద్: రాష్ట్రంలోని రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ.1.02 కోట్ల ప్రమాద బీమాను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చే ప్రభుత్వ ఉద్యోగులను తమ కుటుంబ సభ్యులుగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భావిస్తుందని చెప్పారు. మిగతా..2లో

## ఫిబ్రవరి 14న 'పుర' పోరు..?

- ★ పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఓటరు జాబితా ఈ నెల 16న ప్రదర్శించాలి
- ★ ఈ నెల 17న ఎన్నికల షెడ్యూల్‌కు అవకాశం



- ★ బీసీలకు 32శాతం రిజర్వేషన్ల కోసం సిఫారసు
- ★ రూ.85 కోట్లు విడుదల చేయాలని లేఖ

హైదరాబాద్: రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పాలక మండళ్ల ఎన్నిక వచ్చే నెల 14న నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఓటరు జాబితా ఈ నెల 16న ప్రదర్శించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. మిగతా..2లో

## రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది

- నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలే

అమరావతి: నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం



తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి మిగతా..2లో

## చరిత్రలో మన ఆలయాలపై దాడులు చేశారు కానీ మనం ఎవరికీ హానీ చేయలేదు: అజిత్ దోవల్

మన పూర్వీకులు ఏ దేశ ప్రజలకూ హాని చేయలేదన్న అజిత్ దోవల్



- మన దేశ చరిత్ర నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని సూచన
- సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి వారి ధీరత్వాన్ని పుణికిపుచ్చుకోవాలని వ్యాఖ్య

## సోషల్ మీడియాల తప్పుడు వార్తలు..

మంత్రి కోమటిరెడ్డి ఆవేదన



- అసభ్యకర వార్తలు వస్తే ఇంట్లో వాళ్లు ఇబ్బందులు పడతారు
- 'సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు.

# మాది ట్రిపుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్..

- మీ భూమికి మాదీ పూచీ
- ప్రతి నెలా గ్రామసభలు, పాస్ పుస్తకాల పంపిణీ



రాయవరం: బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు ఉన్న దస్త్రాలన్నింటినీ సేకరించి క్లౌడ్‌లో భద్రపరుస్తామని, భవిష్యత్తులో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఉండదని సీఎం చెప్పారు. ప్రపంచంలోనే మేలైన బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో భూమిని ఎవరైనా కబ్జా చేసేందుకు వచ్చేవారని, సాధ్యం కాకపోతే నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బంది పెట్టేవారన్నారు. అలాంటివాటిని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నామని చెప్పారు. తనకు వచ్చే అర్జీల్లో 80 శాతం రెవెన్యూ సంబంధిత అంశాలు ఉంటున్నాయని తెలిపిన సీఎం మరో ఏడాదిలో రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని వివరించారు.

భూమితో రైతులకు భావోద్వేగ బంధం ఉంటుందని, ప్రాణాలు పోయినా దానిని వదులుకోడానికి సిద్ధపడరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భూములపై సమగ్ర హక్కులు, భద్రత కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి.. మీ హక్కు' సభలో ఆయన మాట్లాడారు. ఆధునిక, సాంకేతిక పద్ధతులతో మిగతా..2లో



## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు...

- ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు
- ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న సజ్జల
- లక్ష కోట్ల బడ్జెట్ సాధ్యం కాదని 2019లోనే జగన్ చెప్పారని వెల్లడి

అమరావతి: వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షానే ఆయన మాట్లాడారని మిగతా..2లో

## కులమతాలకు అతీతంగా ఆలోచించాలి

వైద్యులతో పవన్ ముఖాముఖి



- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలి

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్షాలను భయపెట్టేందుకే సోదాలు

- ఐ-ప్యాక్‌పై ఈడీ దాడులు 'రాజకీయ గూఢచర్యం': కేంద్రంపై మహువా మొయిత్రా నిప్పులు
- పార్టీ అంతర్గత సమాచారం దొంగిలించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ఆరోపణ
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యను సమర్థించిన టీఎంసీ ఎంపీ



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐ-ప్యాక్, దాని చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ జరిపిన సోదాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను 'ఆయుధాలు'గా వాడుకుంటోందని ఆమె ఆరోపించారు. బీజేపీ సాగిస్తున్న మిగతా..2లో

# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు...!

- ★ రెండు విడతలుగా ఏప్రిల్ 2 వరకు పార్లమెంటు సమావేశాలు కొనసాగింపు
- ★ అరుదుగా ఆదివారం రోజున ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ
- ★ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభం
- ★ షెడ్యూల్ వెల్లడించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు




ఢిల్లీ: 2026 సంవత్సరానికి సంబంధించిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. జనవరి 28 నుంచి ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా మిగతా..2లో



## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

- నాకు నోబెల్ రావాలి: డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తన జోక్యం వల్లే కోటి మంది ప్రాణాలు దక్కాయన్న ట్రంప్
- 8 దేశాల మధ్య యుద్ధాలను పరిష్కరించినా గుర్తింపు దక్కలేదని ఆవేదన

## రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా
# చూడటం తప్పెలా అవుతుంది

మొదటి పేజి తరువాయి

కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి
# ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చే ప్రభుత్వ ఉద్యోగులను తమ కుటుంబ సభ్యులుగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భావిస్తుందని చెప్పారు. రూ.1.02 కోట్ల ప్రమాద బీమాకు సంబంధించిన ప్రక్రియను అందుబాటులోకి తెచ్చేందుకు బ్యాంకర్లతో సంప్రదింపులు ముగిసినట్టు భట్టి వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలను ప్రతినెలా క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నామన్నారు. ఇప్పటికే సింగరేణి, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, జెన్‌కో పరిధిలోని ఉద్యోగులందరికీ కోటికి పైగా ప్రమాద బీమాను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 5.14 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

# భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

అమెరికా: భారత్–పాకిస్థాన్ మధ్య 2025లో తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలను తానే అడ్డుకున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. వైట్‌హౌస్‌లో చమురు సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జోక్యం లేకపోతే ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరిగేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ప్రధాని స్వయంగా తన వద్దకు వచ్చి.. ట్రంప్ చొరవ వల్ల కనీసం కోటి మంది ప్రాణాలు దక్కాయని బహిరంగ ప్రకటన చేశారని ఆయన గుర్తుచేశారు. తన హయాంలో ఇప్పటివరకు ఎనిమిది పెద్ద యుద్ధాలను పరిష్కరించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. "చరిత్రలో నాకంటే ఎక్కువగా నోబెల్ శాంతి బహుమతికి అర్హులు ఎవరూ లేరు. 30 ఏళ్లుగా నలుగుతున్న సమస్యలను కూడా నేను పరిష్కరించాను. భారత్–పాక్ మధ్య అప్పటికే ఎనిమిది యుద్ధ విమానాలు కూలిపోయాయి, పరిస్థితి అదుపు తప్పుతున్న వేళ నేను రంగంలోకి దిగి యుద్ధం రాకుండా ఆపాను" అని వివరించారు. శాంతి బహుమతుల కంటే ప్రాణాలు కాపాడటమే తనకు ముఖ్యమని, తాను కోట్ల మందిని కాపాడానని పేర్కొన్నారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను భారత్ మొదటి నుంచీ ఖండిస్తూనే ఉంది. 2025 ఏప్రిల్‌లో పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్ణ చేపట్టింది. పాక్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద మౌలిక సదుపాయాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ క్రమంలో భారత సైనిక సత్తాకు భయపడి మే 10న పాక్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీఎంవో) స్వయంగా భారత అధికారులను సంప్రదించి కాల్పుల విరమణ కోరారని భారత్ చెబుతోంది. ఇందులో మూడో పక్షం జోక్యం ఏమీ లేదని భారత విదేశీ వ్యవహారాల శాఖ స్పష్టం చేస్తోంది.

# ఫిబ్రవరి 14న 'పుర' పోరు..?

మొదటి పేజి తరువాయి

ఫిబ్రవరి మొదటి వారంలోగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ప్రచారానికి వారం రోజుల వ్యవధి ఇచ్చేలా షెడ్యూల్‌పై కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూలును ప్రకటించే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా సిద్ధం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినా చట్టపరమైన అడ్డంకులను దృష్టిలో పెట్టుకుని 32 శాతానికే పరిమితం చేసే సూచనలు కనిపిస్తున్నాయి.

నివేదిక అందించిన 'బూసాని'..

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం ఏర్పాటైన బీసీ డెడికేషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు ఈ మేరకు ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలిసింది. వెంకటేశ్వరరావు శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి నివేదిక అందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 12 లేదా 13వ తేదీన మంత్రివర్గ సమావేశం నిర్వహించే పక్షంలో ఆమోదం తెలపనున్నట్లు తెలిసింది. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. అయితే 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం నేపథ్యంలో మున్సిపాలిటీల్లో బీసీ జనాభా స్వల్పంగా తగ్గినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి పరిమితం కానుండగా, 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఖరారు చేస్తారు.

రూ.85 కోట్లు విడుదల చేయాలని లేఖ

బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఎన్నికల నిర్వహణ కోసం రూ.85 కోట్లు విడుదల చేయాలని కోరుతూ పురపాలక శాఖ ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసింది. 117 మున్సిపాలిటీలు, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు కలుపుకుని మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల్లోని 2,996 వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. మిగిలిపోయిన ఐదారు కార్పొరేషన్ల పాలక మండళ్లను రద్దే చేయడం లేదా..వారితో రాజీనామా చేయించి ఒకేసారి ఎన్నికలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు...!

మొదటి పేజి తరువాయి

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా ప్రకటించారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం రోజున ప్రవేశపెట్టే అవకాశం ఉండటం ఈ సమావేశాల ప్రత్యేకతగా నిలవనుంది. రెండు విడతలుగా సాగే ఈ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి.

రాష్ట్రపతి ఆమోదం.. అధికారిక ప్రకటన

కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు, పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని మంత్రి కిరణ్ రిజిజు తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. "2026 బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13తో ముగుస్తాయి. అనంతరం మార్చి 9న సభ తిరిగి సమావేశమవుతుంది. అర్థవంతమైన చర్చలకు, ప్రజలు కేంద్రంగా సాగే పాలనకు ఈ సమావేశాలు అత్యంత కీలకం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

### ఆదివారం బడ్జెట్.. ఒక అరుదైన ఘట్టం

నివేదికల ప్రకారం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఫిబ్రవరి 1 ఆదివారం కావడం గమనార్హం. పార్లమెంట్ చరిత్రలో ఆదివారం రోజున బడ్జెట్ ప్రవేశపెట్టడం చాలా అరుదు. దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇక బడ్జెట్‌కు ముందు, దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును సమీక్షించే ఆర్థిక సర్వేను జనవరి 29 లేదా 30న పార్లమెంట్ ఉభయ సభల ముందు ఉంచనున్నారు.

రెండు విడతలుగా సమావేశాలు.. ఎందుకంటే?

ఈ బడ్జెట్ సమావేశాలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి విడత జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతుంది. ఆ తర్వాత సభకు విరామం ఉంటుంది. ఈ విరామ సమయంలో వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన పార్లమెంటరీ స్థాయీ సంఘాలు బడ్జెట్ పద్దులు, వివిధ పథకాలకు కేటాయింపులపై లోతైన సమీక్ష జరుపుతాయి. అనంతరం మార్చి 9న రెండో విడత సమావేశాలు ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి. ఈ దశలో స్థాయీ సంఘాల నివేదికలపై చర్చించి, తుది ఆమోదం తెలుపుతారు.

కీలకంగా మారనున్న బడ్జెట్ సమావేశాలు

సంప్రదాయం ప్రకారం, సమావేశాల మొదటి రోజైన జనవరి 28న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంలో ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలను ఆమె వివరిస్తారు. ఆర్థిక వృద్ధి, ద్రవ్యలోటు నియంత్రణ, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ సమావేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పన్నులు, ప్రభుత్వ వ్యయం, విధానపరమైన సంస్కరణలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రపతి ఆమోదంతో సమావేశాల నిర్వహణకు అధికారికంగా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు
# ప్రతిపక్షాలను భయపెట్టేందుకే సోదాలు

మొదటి పేజి తరువాయి

బీజేపీ సాగిస్తున్న 'దోపిడీ, గూండాయిజం'ను ఎదుర్కొంటున్న ఏకైక నాయకురాలు మమతా బెనర్జీ మాత్రమేనని ఆమె కొనియాడారు. ఈడీ దాడులు జరుగుతున్న ప్రదేశానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా వెళ్లడాన్ని మహువా మొయిత్రా సమర్థించారు. "ముఖ్యమంత్రి మా పార్టీకి కూడా అధినేత. ఇంట్లో దొంగతనం జరుగుతున్నప్పుడు మన వస్తువులను కాపాడుకునే హక్కు మనకు ఉంటుంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సోదాలను 'రాజకీయ దొంగతనం, గూఢచర్యం'గా అభివర్ణించిన ఆమె, ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల జాబితా వంటి రహస్య డేటాను దొంగిలించేందుకే ఈడీని పంపారని దుయ్యబట్టారు. ఆరు, ఏడేళ్ల నాటి బొగ్గు కుంభకోణం కేసును ఇప్పుడు ఎన్నికల ముందు తెరపైకి తీసుకురావడంలో ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. బీజేపీలో చేరిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నేతల కేసులన్నీ ఏమయ్యాయని మహువా నిలదీశారు. అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, అజిత్ పవార్ వంటి నేతల పేర్లను ప్రస్తావిస్తూ.. కేవలం ప్రతిపక్ష నాయకులనే లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని భయపెట్టాలని చూస్తే బెంగాల్ పులి (మమతా బెనర్జీ) తగిన బుద్ధి చెబుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ దాడులకు నిరసనగా మమతా బెనర్జీ కోల్‌కతాలో భారీ పాదయాత్ర నిర్వహించగా, ఢిల్లీలో నిరసన చేపట్టిన టీఎంసీ ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, తమ దర్యాప్తును ముఖ్యమంత్రి అడ్డుకున్నారని ఈడీ, తమ పార్టీ సమాచారాన్ని అక్రమంగా సేకరించారని టీఎంసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించాయి. కోర్టులో గందరగోళ పరిస్థితుల కారణంగా ఈ కేసు విచారణను న్యాయస్థానం జనవరి 14కు వాయిదా వేసింది.

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు...

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. అదే సమయంలో జగన్ అమరావతి అంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇస్తున్న రిటర్న్ ప్లాట్లకు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. 50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉండగా, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథ చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో తమవాళ్లకు లాభాలు చేకూరుస్తూ దోచిపెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల బాధలు పట్టించుకోకుండా ఇతర అంశాలపై మాత్రమే ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అడిగితే సమాధానాలు లేవని, కానీ అమరావతిపై రైతుల పక్షాన మాట్లాడితే ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అమరావతిని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్'గా మార్చారని వ్యాఖ్యానించారు. జగన్ అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారని... చంద్రబాబు మాత్రం పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని సజ్జల ఎద్దేవా చేశారు. డీసెంట్రలైజేషన్ అన్నప్పటికీ జగన్ అమరావతిని పూర్తిగా వదిలిపెట్టలేదని... ఆయన మాటలను కూటమి నేతలు కావాలనే వక్రీకరిస్తున్నారని అన్నారు. అమరావతి టెండర్లలో కూడా కొన్ని కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంస్థలకే మళ్లీ టెండర్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు అమరావతిలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ... హడావుడిగా అమరావతికి వచ్చారని అన్నారు. చేసిన తప్పులు బయటపడతాయనే భయంతోనే ఇలా చేశారని వ్యాఖ్యానించారు. ఎవరూ లేని ప్రాంతంలో రాజధాని కడుతున్నారని... వైజాగ్ అయితే వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకే అక్కడికి వెళ్లాలని జగన్ చెప్పారని సజ్జల అన్నారు. వైజాగ్‌ను గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన జగన్ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని, కూటమి ప్రభుత్వం కూడా వైజాగ్‌లో పనులు చేస్తూనే ఉందని చెప్పారు.

# మాది ట్రిపుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్..

మొదటి పేజి తరువాయి

భూములపై సమగ్ర హక్కులు, భద్రత కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి.. మీ హక్కు' సభలో ఆయన మాట్లాడారు. ఆధునిక, సాంకేతిక పద్ధతులతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని వెల్లడించారు. దీనిపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. వాటిని ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రూపొందించామన్నారు. కొవిడ్ సమయంలో అందరూ విశ్రాంతి తీసుకున్నా.. రైతు మాత్రం పని చేశాడని గుర్తు చేశారు. ప్రతి నెలా 2 నుంచి 9 వరకు గ్రామసభలు నిర్వహించి భూ వివరాలన్నీ చదివి వినిపిస్తారని, భూయజమానులు సంతృప్తి చెందితేనే ఈకేవైసీ చేసి, 9న పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారని చెప్పారు. ఆ రోజు కార్యక్రమానికి తాను హాజరవుతానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో 6,688 చోట్ల రీసర్వే పూర్తవగా 4,783 గ్రామాలకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. 1.18 లక్షల పుస్తకాల్లో లోపాలు గుర్తించామని, వాటిని సరి చేసి పంపిణీ చేస్తామని చెప్పారు. "గత ముఖ్యమంత్రికి అహంకారం తలకెక్కి ప్రజల ఆస్తిపత్రాల పైనా, సర్వేరాళ్ల పైనా తన చిత్రాలు వేయించుకునే స్థాయికి వెళ్లారు. అదో విచిత్రమైన ఆలోచనా విధానం. ప్రజల ఆస్తులపై ప్రైవేటు వ్యక్తులు పెత్తనం చెలాయించేలా ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారు. సర్వే రాళ్లపై తన బొమ్మలకు రూ.660 కోట్లు, పాస్ పుస్తకాలపై బొమ్మలకు రూ.22 కోట్లు ఖర్చు చేశారు. ఆ సొమ్ముతో రెండు వైద్య కళాశాలలు పూర్తయ్యేవి. మా భూమిలో ఆయన బొమ్మ ఎందుకని రైతులు ప్రశ్నిస్తే.. 77 లక్షల సర్వే రాళ్లపై ఉన్న ఆ బొమ్మలను తొలగించేందుకు మరికొన్ని కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది' అని చంద్రబాబు తెలిపారు.

మాది ట్రిపుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్..

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దేశంలో అత్యధికంగా రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. తాను, పవన్ కల్యాణ్, మోదీ కలిసి ట్రిపుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్‌లా దూసుకెళ్తున్నామన్నారు. చిన్నచిన్న భూవివాదాల కారణంగా అన్నదమ్ములు, తల్లీకొడుకులు పోలీసుస్టేషన్లకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని.. దానివల్ల కుటుంబ గౌరవం తగ్గుతుందన్నారు. తానూ గ్రామస్థాయి నుంచి వచ్చానని, సెంటు భూమి పోయినా ఫర్వాలేదు కానీ బంధువులతో వివాదాలు వద్దని హితవు పలికారు.

# న్యాయస్థానాలు వద్దు.. కూర్చుని చర్చిద్దాం

మొదటి పేజి తరువాయి

ఈ అంశాలపై పంచాయితీలు, న్యాయస్థానాలు వద్దు.. మనమే కూర్చుని చర్చిద్దాం' అని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్‌సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ సంస్థను శుక్రవారం ప్రారంభించిన ఆయన..అనంతరం అక్కడి సభలో మాట్లాడారు. "నీళ్ల వివాదాలపై పదేపదే చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంలో రాజకీయాలకతీతంగా మాట్లాడుకుందాం. న్యాయస్థానాల వద్దకు, పెద్దమనుషుల పంచాయితీలకు వెళ్లాల్సిన అవసరం లేదు. కృష్ణా నదిపై ఉన్న పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, డిండి, ఎస్ఎల్‌బీసీ, నెట్టెంపాడు వంటివి ఉమ్మడి రాష్ట్రంలోనే మంజూరైన ప్రాజెక్టులు. వీటికి అభ్యంతరాలు వ్యక్తం చేయకండి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నా.. నీటి అంశాలు, నీళ్ల వివాదాల ముసుగులో రాజకీయ ప్రయోజనాలను కోరుకోవద్దు. కృష్ణా జలాల అంశాన్ని రాజకీయ లబ్ధికి వినియోగించుకోవద్దు. దానివల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉండవు.

మీరు ఒక అడుగు ముందుకు వేస్తే.. మేం పది అడుగులు ముందుకు వేస్తాం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన సాగునీటి ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం అడ్డు పడడం వల్ల మాకు పర్యావరణ, ఇతర అనుమతులు రావడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ సైతం ఆగిపోయాయి. సాగునీటి ప్రాజెక్టులకు 60 శాతం నిధులు కేంద్రం నుంచి రాకపోవడంతో.. రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. మనకు తగినన్ని నీళ్లు లేవు... ఓడరేవు లేదు. ఈ నేపథ్యంలో భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం వరకు 12 వరుసల రహదారితోపాటు దానికి సమాంతరంగా రైల్వేలైన్ ఉండేలా అనుమతులివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారం కావాలి. మాకు ఏపీ సహకరిస్తే.. అమరావతి నిర్మాణానికి మేం సహకరిస్తాం. ఎందుకంటే భవనాలు కడితే సరిపోదు.. భవనాల్లో పరిశ్రమలు రావాలి.. తెలంగాణలో సాంకేతిక నైపుణ్యాలున్న మానవ వనరులు ఉన్నాయి. ఇందుకోసం రెండు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకొనేలా చర్చలు కొనసాగుతాయి. ఏపీతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలతోనూ కృష్ణాజలాల అంశంపై చర్చలు కొనసాగించనున్నాం. మీరు ఒక అడుగు ముందుకు వేస్తే.. మేం పది అడుగులు ముందుకు వేస్తాం. ఎవరైనా సరే.. అభివృద్ధికి సహకరిస్తామంటూ ముందుకు వస్తామంటే పది అడుగులు ముందుకు వేసే గుణం తెలంగాణ రక్తంలోనే ఉంది.

## అక్రమంగా సరిహద్దు దాటేందుకు
# యత్నించిన చైనా మహిళ అరెస్ట్

హైదరాబాద్: భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఓ చైనా మహిళను సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) సిబ్బంది పట్టుకున్నారు. సరైన వీసా, పాస్‌పోర్టు వంటి ప్రయాణ పత్రాలు లేకుండానే ఇండో–-నేపాల్ సరిహద్దు దాటేందుకు ఆమె ప్రయత్నించడంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో భారత్–-నేపాల్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నౌటన్వా ప్రాంతంలోని బైరియా బజార్ వద్ద కాలిబాట మార్గంలో ఒక మహిళ భారత్‌లోకి వస్తున్నట్లు ఎస్ఎస్‌బీ సిబ్బంది గమనించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆమెను ఆపి పరిశీలించగా, ఆమె వద్ద ఎలాంటి వీసా లేదా పాస్‌పోర్టు పత్రాలు లేవని తేలింది. దీంతో వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్న సిబ్బంది, స్థానిక పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఆమెను విచారించి కేసు నమోదు చేశారు. ఆమె వద్ద లభించిన ఒక చిన్న చీటి ఆధారంగా, సదరు మహిళ చైనాకు చెందిన హుజియా జీగా గుర్తించినట్లు నౌటన్వా పోలీసులు తెలిపారు. అయితే ఆమె చైనాలోని ఏ ప్రాంతానికి చెందినదన్న విషయం ఇంకా స్పష్టతకు రాలేదని, అలాగే భారత్‌లోకి రావడానికి గల అసలు ఉద్దేశం ఏమిటన్న దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేసినట్లు సమాచారం.

## చరిత్రలో మన ఆలయాలపై దాడులు చేశారు
# కానీ మనం ఎవరికీ హానీ చేయలేదు: అజిత్ దోవల్

ఢిల్లీ: చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలను, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ, మన పూర్వీకులు ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ కార్యక్రమంలో ఆయన యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మన దేశ చరిత్ర నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతీకారం ఎప్పుడూ మంచిది కాదని, దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే, దేశ చరిత్రపై గతంలో జరిగిన అణిచివేతకు మనం ప్రతీకారం తీర్చుకోవాలని... అది ఎలాగంటే... మనం దేశీయ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, గాంధీ వంటి వారి ధీరత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చరిత్రలో మనపై దాడులు చేసి, ధ్వంసం చేసిన ఘటనలు ఉన్నాయని, కానీ మనం ఎవరికీ హానీ చేయలేదని ఆయన అన్నారు. ఆ సంఘటనల నుంచి మనం పాఠాలు నేర్చుకుని, మనం కూడా ఇతరులను ఇబ్బంది పెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. దేశం అభివృద్ధి బాటలో నడవడానికి సరైన నాయకత్వం అవసరమని అన్నారు. ఈ సందర్భంగా నాయకత్వం యొక్క గొప్పతనం గురించి చెబుతూ, ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందని అన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.

## మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?..
# జెలెన్‌స్కీ వ్యాఖ్యలపై టంప్ ఏమన్నారంటే..!

ఢిల్లీ: వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు అనూహ్య రీతిలో అరెస్ట్ చేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కారకాస్‌లోని ఆయన నివాసంపై గత వారం మెరుపుదాడి చేసి, మదురోను పట్టుకుని న్యూయార్క్ జైలుకు తరలించారు. ఈ ఘటన అమెరికా–రష్యా సంబంధాలపై కొత్త చర్చకు దారితీసింది. మదురో అరెస్టును ఉద్దేశించి, "ఒక నియంతతో ఇలాగే వ్యవహరించాలి, తదుపరి ఏం చేయాలో అమెరికాకు తెలుసు" అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే, జెలెన్‌స్కీ అభిప్రాయంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విభేదించారు. పుతిన్‌ను అరెస్ట్ చేయాల్సిన అవసరం రాదని స్పష్టం చేశారు. "పుతిన్ విషయంలో నేను చాలా నిరాశకు గురయ్యాను. కానీ, ఆయనతో మాకు ఎప్పుడూ మంచి సంబంధాలే ఉన్నాయి. ఆయన్ను బలవంతంగా పట్టుకోవాల్సిన అవసరం వస్తుందని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని ఆపలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తూ, తాను ఇప్పటికే 8 యుద్ధాలను పరిష్కరించానని గుర్తుచేశారు. "గత నెలలోనే 31,000 మంది చనిపోయారు. వారిలో చాలామంది రష్యా సైనికులే. రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా బలహీనపడింది. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భావిస్తున్నాను" అని ట్రంప్ తెలిపారు. గత వారం అర్ధరాత్రి కారకాస్ నగరంపై అమెరికా యుద్ధ విమానాలు ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపాయి. ఆ వెంటనే రంగంలోకి దిగిన అమెరికా అత్యంత రహస్య దళం 'డెల్టా ఫోర్స్ణ, నిద్రిస్తున్న మదురోను అదుపులోకి తీసుకుంది. అక్కడి నుంచి ఆయన్ను యూఎస్ఎస్ జిమా అనే భారీ యుద్ధ నౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించారు. ప్రస్తుతం ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టగా, ఆ దేశ చమురు ఎగుమతులపై పట్టు సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది.

# కులమతాలకు అతీతంగా ఆలోచించాలి
## వైద్యులతో పవన్ ముఖాముఖి

కాకినాడ: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

# సోషల్ మీడియాల తప్పుడు వార్తలు..
## మంత్రి కోమటిరెడ్డి ఆవేదన

హైదరాబాద్: సోషల్ మీడియా, ఛానెల్స్‌లో మహిళా అధికారులపై పనికట్టుకుని వార్తలు ప్రసారం చేయడాన్ని, రాయడాన్ని ఖండిస్తున్నట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పుకొచ్చారు. ఐఏఎస్ అధికారుల బదిలీ మంత్రి చేయలేరు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అసభ్యకర వార్తలు వస్తే ఇంట్లో వాళ్లు ఇబ్బందులు పడతారు. బాధ పడుతారని ఆలోచన చేయాలంటూ హితవు పలికారు. ఇదే సమయంలో తాను సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం బంద్ చేశాను అంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు. అధికారుల బదిలీలు సీఎం, సీఎస్ పరిధిలో మాత్రమే ఉంటుంది. ఐఏఎస్ అధికారుల బదిలీ మంత్రి చేయలేరు. ఐఏఎస్, కావాలంటే ఎంతో కష్టపడాలి. ఐఏఎస్ అధికారులకు సెలవులు ఉండవు. ఐఏఎస్, అధికారుల బదిలీలు సర్వసాధారణం. మీడియాకు విజ్ఞప్తి చేస్తున్న.. మీకు కుటుంబాలు ఉంటాయి. రాసే వారికి భార్య పిల్లలు, మీ ఇంట్లో మహిళలు ఉంటారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. ఐఏఎస్ అధికారులకు కుటుంబాలు ఉంటాయి.. మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం కరెక్ట్ కాదు. సోషల్ మీడియాలో సీఎం పై విమర్శలు వచ్చాయి.. లిమిట్ లేకుండా పోయింది. ఆ ఐఏఎస్ అధికారి స్థానంలో ఉండి మీరు ఆలోచన చేసుకోండి. మహిళలు ఉద్యోగాలు చేయడమే తప్పా!. మంత్రుల ఇళ్లలో ఇబ్బందులు పెట్టి.. మహిళా అధికారులను ఇబ్బంది పెట్టి ఏం సాధిస్తారు. మమ్మల్ని ఇబ్బందులు పెడతాం అనుకుంటే వేసుకోండి. ఫోన్ మాట్లాడకపోతే.. ఫోన్ ఎత్తకపోతే అసత్య వార్తలు రాస్తారా?. ఫోన్ మాట్లాడుకుంటూ ఉంటే అధికారులతో రివ్యూ ఎప్పుడు చేయాలి. మీకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నా... ఇలాంటి వార్తల వల్ల ఆత్మహత్యలు చేసుకుంటారు. ఎదుటివాడు బాధపడితే స్పందించే గుణం నాది. నాలాంటి వాడిని ఏడుపిస్తా అనుకుంటే ఏడిపించండి. ఇప్పటికే కొడుకును కోల్పోయి ఏడుస్తున్నాను.

### సినిమాపై క్లారిటీ..

నేను సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం బంద్ చేశాను. పుష్ప సినిమా వివాదం తర్వాత ప్రీమియం షోలకు అనుమతి ఇవ్వడం బంద్ చేసాను. రాజాసాబ్, చిరంజీవి సినిమా టికెట్ల రేట్లు, ప్రీమియం షో అనుమతి ఫైల్ నా దగ్గరకి రాలేదు. నాకు తెలియకుండానే రెండు సినిమాల జీవోలు వచ్చాయి. నేను సినిమా ఇండస్ట్రీపై దృష్టి పెట్టలేదు.. పెట్ట దల్చుకోలేదు. నిప్పులాగా బతికిన వాడిని ఇలా మానసికంగా బాధ పెడుతున్నారు. తప్పు చేసిన వాళ్లను దేవుడే శిక్షిస్తాడు. జిల్లా మంత్రిగా రివ్యూ పెడితే అధికారులు పక్కన కూర్చోవడం తప్పా?. ఎన్నో విమర్శలు వచ్చినా ఆరుసార్లు గెలిచాను. వెంకట్ రెడ్డి ఉండొద్దు అంటే ఇంత విషం ఇచ్చి చంపండి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గోకులం షెడ్ ప్రారంభోత్సవం..





కూనవరం: జనవరి 10 నేటి శుభోదయం): మండలంలోని ?కూనవరం గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు శ్యామలకు ప్రభుత్వం నుంచి గోకులం షెడ్ మంజూరైంది. ఈ షెడ్డును గ్రామ సర్పంచ్ హేమంత్ కుమార్ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు అధికారికంగా శనివారం ప్రారంభించారు.?ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు:?పాడి రైతులకు చేయూత: పశువుల పోషణకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా పాల దిగుబడిని పెంచడం. ఉపాధి హామీ అనుసంధానం



ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన ఇలాంటి షెడ్ల నిర్మాణం చేపట్టడం.?పల్లె పండుగ 2.0 లక్ష్యం: గ్రామాల రూపురేఖలను మార్చడమే కాకుండా, వ్యక్తిగత లబ్ధి చేకూర్చే మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించడం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ గారితో పాటు స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు పాల్గొని, శ్యామల కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశ ఎంపీటీసీ బండార్ సాంబశివరావు ఈ ప్రారంభోత్సవం లో టిడిపి నాయకులు గడ్డిపాటి ప్రసాద్, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, బీజేపీ నేతలు నోముల రామారావు పాల్గొన్నారు

## జగ్గవరంలో ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ...



కూనవరం:- జనవరి 9: **(నేటి శుభోదయ):** కూనవరం మండల పరిధిలోని జగ్గవరం గ్రామంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నూతనంగా మంజూరైన ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన జరిగింది.? మంజూరైన నిధులు సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు ?ప్రారంభించిన కూనవరం మండల పరిషత్ అధ్యక్షురాలు పాయం. రంగమ్మ జడ్పిటిసి కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ ఈ ఆసుపత్రి అందుబాటులోకి రావడం ద్వారా స్థానిక ప్రజలకు, గిరిజన ప్రాంత వాసులకు మెరుగైన ఆయుర్వేద వైద్య సేవలు అందనున్నాయి ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలన నాణ్యతతో కూడిన భవనాన్ని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి ఈ సందర్భంగా అధికారులు సూచించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పెద్దపులి నాగారం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### పేదవారికి ఇందిరమ్మరాజ్యంలోనే న్యాయం జరుగుతుంది



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. గ్రామంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది ఇందిరమ్మ రాజ్యం అంటే.. పేదల పాలిట దైవం అంటూ.. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, 500 కే గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, లాంటి పథకాలు ఎన్నో పేదవారికి చెంద విధంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ శాఖ అధ్యక్షులు. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, గణపురం రాజు, మాజీ వార్డ్ సభ్యులు కొత్తపల్లి సిద్ధులు గౌడ్, కుండే ఈశ్వరయ్య, బాబ్జాన్ ఖాన్, అన్వర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

### కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్,కి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శ్రీశైలం ఆలయ అర్చకులు ప్రతేకపూజలు నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచిగా గెలిచిన అనంతరం మొట్టమొదటిగా.. శ్రీశైలం మల్లికార్జున స్వామిని అదేవిధంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక స్వామి దర్శించుకోవడం జరిగింది ప్రవీణ్ మాట్లాడుతూ నేను ఏ పని చేసినా.. నాకు కలిసొచ్చిన దైవం శ్రీశైల పుణ్యక్షేత్రం కాబట్టి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరిగిందని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. కోళ్ల పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు శ్రీశైల మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం జరిగినట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేయడం జరిగింది

## గ్రామాన్ని పరిశుభ్రంగా, హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక నూతన నర్సరీ ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



బోనకల్ :: **(నేటి శుభోదయ):** గ్రామ అభివృద్ధి లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ శనివారం శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ నర్సరీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నర్సరీ ద్వారా వివిధ రకాల పూల మొక్కలు, ఔషధ మొక్కలు, నీడనిచ్చే మొక్కలను పెంచి గ్రామంలోని ఖాళీ స్థలాలు, రోడ్ల ఇరువైపులా, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాటనున్నట్లు పేర్కొన్నారు. ఈ నర్సరీ గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా దోహదపడుతుందని, స్వచ్ఛ గ్రామ--హరిత గ్రామ లక్ష్య సాధనకు ఇది కీలకంగా మారుతుందని సర్పంచ్ జ్యోతి అన్నారు. గతంలో ఈ నర్సరీ స్మశానం వాటికి దగ్గర ఉండేదని అక్కడ మొక్కల సంరక్షణ ఇబ్బందికరంగా మారుతుందని అందుకనే ఆ నర్సరీని పంచాయతీ ఆఫీసు వెనక భాగంలో మార్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ నర్సరీని సద్వినియోగం చేసుకొని ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలని సర్పంచ్ కోరారు.



# సామాజిక ఉద్యమకారులు భారతదేశంలో తొలి ఉపాధ్యాయులు మాత సావిత్రిబాయి పూలే,షేక్ ఫాతిమా

### ఘనంగా మాత సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమా 195 వ జయంతి వేడుకలు

### ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేట్ శ్రీమతి విజయ రెడ్డి

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ కే.వరుణ్ కుమార్

### ట్యాంక్ బండ్ పై మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి...

### అలిండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 10: సామాజిక ఉద్యమకారులు భారతదేశంలో తొలి ఉపాధ్యాయులు మాత సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్ కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన సామాజిక ఉద్యమ నాయకురాలు మాత సావిత్రి బాయి పూలే, షేక్ ఫాతిమా వారి సేవలను ఈ సమాజం



గుర్తించుకోవాలని శనివారం నాడు ఖైరతాబాద్ డివిజన్ పరిధిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఖైరతాబాద్ డివిజన్ నాయకులు తలారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి విజయ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ కే.వరుణ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, పాల్గొని ముందుగా మాత సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమా చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ అస్పృశ్యత అంటరానితనం వెంటాడుతున్న సమాజంలో జనవరి మాసంలో సావిత్రిబాయి పూలే,షేక్ ఫాతిమా పుట్టడం ఈ సమాజానికి ఎంతో అదృష్టం కారణమని స్త్రీలకు చదువు నేర్పినటువంటి మొట్టమొదటి చదువులమ్మ తల్లి భారత దేశంలోనే మహిళలందరికీ చదువు ఉండాలని చెప్పినటువంటి వారు అన్నారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ కే.వరుణ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త ఉద్యమ నాయకురాలు రచయితి బడుగు బలహీన వర్గాల నిమ్న జాతుల అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని అధునిక సమాజంలో విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా సారిగా బాలికల పాఠశాల ఏర్పాటు ప్రారంభించింది. అన్ని అన్నారు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాట చేసింది అన్నారు సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం ప్రాణంగా పెట్టి సమిష్టిగా సమాజంలో కులతత్వం కలిగిన పండిత మేధావులందరికీ కూడా ఆమె కీలకం కేవలం జ్యోతిరావు పూలే భారీగా మాత్రమే తెలుసు ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీలు విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమనాయకురాలు అని అన్నారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ భారతదేశపు తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఆమెను అధిక భారతదేశపు మొదటి ముస్లిం మహిళ గుర్తిస్తారు సామాజిక సంఘ స్కరణల కృషి జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేతో కలిసి దళితులు అట్టడుగు వర్గాల బాలికల విద్య కోసం పనిచేశారు పాఠ్యాంశాలలో గుర్తింపు 2014లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆమె సంక్షిప్త పరిచయాన్ని బాల్ భారతి పాఠ్యాంశాలలో చేర్చింది. ఇలాంటి మహిళల కోసం నేటి సమాజ మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని భావితరాల మహిళలకు చెప్పాలని వారు సూచనప్రాయంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్ బాబు గ్రేట్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు దినేష్,చిలుకల శ్రీకాంత్, కమ్మరి శ్రీనివాస్ చారి, వాయిల ప్రవీణ్ కుమార్, ఎం మహేష్ యాదవ్, ఎం మహేంద్ బాబు, గజ్జల ఆనంద్, ఎం విశాల్ బాబు, రాజు,కరాట రమేష్, హరి తల్లారి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

### కాలనీ వాసులతో కలిసి మురుగు నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న అడ్డంకులను తొలగిస్తాం - శ్రీరాములు అందెల

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ లోని బడంగ్ పేట్ డివిజన్ లో ఎస్ఎన్డీపీ మరియు ట్రంక్ లైన్ అస్తవ్యస్తం నిర్మాణం కారణంగా డ్రైనేజీ ప్రవాహాన్ని ఆపివేయడంతో భీష్మ నగర్,





సాయి నగర్, సాయి గోకుల్ నగర్, సాయి కృష్ణ ఎన్క్లేవ్, నవయుగ కాలనీ, గండారెడ్డి కాలనీతో పాటు బడంగ్పేట్ గ్రామ దోబిగాట్ ప్రాంతం మొత్తం మురుగు నీటితో నిండిపోయింది. ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల ముప్పు తీవ్రంగా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య భయంతో వణికిపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ "మురుగు నీటితో పాటు దోమల బెడద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, కాలనీ వాసులతో కలిసి మురుగు నీరు పోకుండా అడ్డుగా పెట్టిన అడ్డంకులను తొలగిస్తాం" అని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తక్షణమే డ్రైనేజీ నీరు ప్రవాహంలోకి రావడం, ఫాగింగ్ నిర్వహించడం, యాంటీ లార్వా చర్యలు చేపట్టడం ద్వారా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహించారని శ్రీరాములు మండిపడ్డారు. ప్రజలు కట్టిన పన్నులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ట్రంక్ లైన్ ఉపయోగానికి లేకుండా పోవడం ఘోర వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం తప్పదు"



అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి, బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సైదులు, రేసు నరసింహ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లోకం, కుంటి భాస్కర్, బంగారు సురేష్, దేశపాక జగన్, బంగారు రాహుల్, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా 20 వ వార్షికోత్సవ వేడుకలు

### ఒక్కో మెట్టు ఎక్కుతూ 20 వసంతాల వేడుకలు జరుపుకున్న వాణి వివేకానంద విద్యాలయం

### పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ చుండూరి కోటేశ్వరరావు మరియు వాణి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



వైరా నేటి శుభోదయ: వైరా నియోజక వర్గ కేంద్రం లో 20 సంవత్సరాల క్రితం భవిషత్ తరాలకు నాణ్యమైన విద్య నేర్పాలన్న సంకల్పం తో ప్రవేట్ స్థలాన్ని లీజు కు తీసుకుని రేకుల షెడ్లలో పాఠశాల గా అవతరించిన వాణి వివేకానంద విద్యాలయం అనేక ఆటుపోట్లను తట్టుకుని వైరా ప్రాంతం లో మేటి పాఠశాలల్లో ఒకటిగా ఎదిగి 20 వసంతాల ను దిగ్విజయంగా జరుపుకున్నది. శుక్రవారం రాత్రి పాఠశాల ఆవరణలో జరిగిన 20 వ వార్షికోత్సవ సభలో పాఠశాల ప్రిన్సిపాల్ చుండూరు వాణి పాఠశాల 20 సంవత్సరాల ప్రగతి నివేదికను క్లుప్తంగా వివరించారు. అనంతరం జరిగిన సభలో అతిధులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ విద్యా రంగం నేడు తీవ్రమైన పోటీ ని ఎదుర్కొంటుందని, పోటీలో నిలబడగల సత్తా



ఉంటేనే మనగలిగిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రవేటు విద్యా సంస్థలు చాలా వరకు పోటీలో నిలవలేక ఆర్థికంగా నిలదొక్కుకోలేక కనుమరుగైన విషయం తెలియంది కాదన్నారు. అందుకు కారణం ప్రవేట్ లోనే కార్పోరేట్ విద్యా సంస్థలు వెలిసి చిన్న సంస్థలను మింగేస్తున్నాయని అన్నారు. ఏమైనా వాణి వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ చుండూరు వాణి,కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు ల ఉక్కు సంకల్పమే ఆకర్షణీయమైన స్వంత భవనాలలో వందలాది మంది విద్యార్థుల తో, ఉత్తమ ర్యాంకులతో,నూటికి నూరు శాతం ఫలితాల సాధనతో వైరా ప్రాంత విద్యార్థుల తల్లి దండ్రుల మనసు గెలుచుకోవటమే 20 సంవత్సరాల వేడుకలను ప్రతిబింబిస్తున్నాయని



వక్తలు అభినందించారు. సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టి పి సి సి కార్యదర్శి కట్లా రంగారావు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి



బొంతు రాంబాబు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మధు విద్యాలయ సంస్థల ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులు రంగా జనార్ధన్ రావు, లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు . అనంతరం పాఠశాల విద్యార్థులతో ప్రముఖ గాయని బేగం, డ్యాన్స్ మాస్టర్ వేల్పుల కిరణ్ , గౌతమ్, ఆర్కె, గింజు పల్లి జనార్ధన్ , సాయికుమార్ ల సారథ్యం లో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తాం కొర్ర శీను

### హామీ ఇచ్చాం = అమలు చేస్తాం కొర్ర శీను




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారంలో ఏనుచెరువు తండా నుండి తీగలకుంట తండా వరకు 11వ వార్డు మెంబర్.. రోడ్డు మరమ్మతులు సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. హామీలల్లో భాగంగా మాటఇచ్చిన ప్రకారంగా ప్రస్తుతం రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి గుంతలుగా ఉండిపోయిన రోడ్లను మట్టితో నింపడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈ యొక్క విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏనుగు చెరువు తండా నుండి తీగలకుంట తండ వరకు రోడ్డు వచ్చేటట్లుగా నా వంతు సహకారం చేస్తారని 11వ వార్డు మెంబర్ కొర్ర శీను ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు



హైదరాబాద్, జనవరి 10: శ్రీ ఆడికే రాజు గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.. హన్మండ్లు శ్రీ రవీందర్ ,మరియు సభ్యులు శ్రీ విజయ్ కుమార్ నవీన్ కుమార్ నితీష్ ఈ రోజు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్ సమావేశమయ్యారు.కాలనీ అభివృద్ధి కోసం---రోడ్లు, డ్రైనేజీ మరియు పబ్లిక్ పార్కులు అభివృద్ధి పరిచే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్ హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ (ఎచ్ఎమ్‌డీపి) కమిషనర్‌కు పార్కుల అభివృద్ధి కోసం సిఫార్సు లేఖ ఇచ్చారు. ఇంతకు ముందు ఎమ్మెల్యే సిఫార్సుల మేరకు రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు ఆమోదం అందినట్లు తెలిపారు.అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కాలనీ నివాసుల అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు.లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆడికే రాజు

## సోమనాథ్ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు

### మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



మల్కాజ్గిరి, జనవరి 10:(**నేటి శుభోదయ**): సోమనాథ్ ఆలయం విధ్వంసం అనంతరం పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, సోమనాథ్ ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు గౌతమ్ నగర్ 141 డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు బి జె పి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అయిన సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం దేశ ఆత్మగౌరవానికి




నిదర్శనమని అన్నారు. ధార్మిక సంప్రదాయాలు, జాతీయ ఐక్యతను బలపరిచేలా ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసంశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ సోమశి శ్రీనివాస్, బాలసుబ్రమణ్యం, వెంకట్ కిషోర్, రాకేష్, సాయి అమర్నాథ్, జేనిగ వెంకట్ యాదవ్, వాసుదేవ్, తులసీదాసతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దేశ శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

## విజన్ విద్యాసంస్థలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



యాడికి జనవరి 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక; మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో గల విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు శనివారం విజన్ విద్యార్థులు మరియు అతిథులు, ఉపాధ్యాయుల సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా యాడికి పట్టణ సీఐ శ్రీనివాసులు విచ్చేసి సంక్రాంతి




శోభను ఉట్టిపడేలా చేసిన కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులకు విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది.అలాగే విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.అలాగే రంగవల్లుల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ బహుకరించారు. పట్టణ సీఐ శ్రీనివాసులు ని విజన్ కరస్పాండెంట్ విశ్వం సన్మానించారు.ఈ కార్యక్రమంలో విజన్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు బొమ్మల కొలువు, పిట్టలదొర, హరిదాసు, డుడు బసవన్న క్యారెక్టర్స్ తల్లిదండ్రులు మరియు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో, టీడీపీ సీనియర్ నాయకులు రుద్రమ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆదినారాయణ మరియు నాయకులు మధు రాజు, రామచంద్ర,రంగస్వామి, వెంకటస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, గుండా నారాయణస్వామి మరియు విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## సిపిఐ పార్టీ చలో ఖమ్మం 18న విజయవంతం చేయండి



యాడికి జనవరి 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఈ నెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరగనున్న సిపిఐ పార్టీ శత వార్షికోత్సవ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. శనివారం యాడికి మండల కేంద్రంలో సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో జీపు జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రజల మధ్య నిత్యం ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు.ఈ సందర్భంగా ఖమ్మంలో ఘనమైన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు రైతులు, కూలీలు, కార్మికులు వ్యవసాయ కూలీలు పార్టీ అభిమానులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.




ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షు లు,కార్యదర్శులు ప్రేమ్ కుమార్, కుల్లయప్ప,జిల్లా అధ్యక్షులు నాగరాజు నాయక్, కళాకారులుగిరి,వెంకటరాముడు, సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓపిరెడ్డి, సూర్యనారాయణ సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ నాయకులు ఆంజనేయులు, తాంధ్ర సుభా, ఆది నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, ప్రబోధ,మాబూ,శ్రీరాములు,కంభగిరి,రామానుజులరెడ్డి, చైతన్య, చీమల వాగుపల్లి శ్రీరాములు, పాల్గొన్నారు...

# అలనాటి సంబరాల..సందడేది

## కనుమరుగవుతున్న సంక్రాంతి శోభ.
## జాడ లేని హరిదాసులు..
## తగ్గిపోతున్న గంగిరెద్దులు.

వైరా నేటిశుభోదయ: సంక్రాంతి పండగ వస్తుందంటే సందడి కనిపించేది.ప్రస్తుతం చూద్దాం అన్నా అలాంటి సంప్రదాయాలు ఎక్కడ కనిపించడం లేదు..నేటి ఆధునిక యుగం లో పాశ్చాత్య పోకడలకు అలవాటు పడిన ప్రజలు పాతతరం..అచ్చతెలుగు సంస్కృతి.. సాంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు.మొదటి పండగ శో భకి చాలా ప్రత్యేకత ఉంది.గోదావరి ధనుర్మాస వ్రతం ఆచరించి శ్రీ రంగ



నాథ స్వామితో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని..దానికి సంకేతంగా నే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతున్నారు.అందుకే సంప్రదాయ ముగా భోగి పండుగను జరుపుకుంటారు.భోగి పండుగ రోజున తెల్లవారు జా మునే నిద్రలేచి..ఇంట్లో ఉన్న పాత సామాన్లు..కర్రలను వేసి మంట పెడతారు. భోగి మంటల అనంతరం తైలంగాభ్యన స్నానం చేసి కొత్తబట్టలు ధరించి దే వుడిని పూజిస్తూ నైవేద్య ము పెడతారు.సాయంత్రం పిల్లలు మీద భోగి పం డ్లు..సెనగలు..పూలు అక్షింతలతో ఆశీర్వదిస్తారు.ఇలా చేయడం వలన నూ తన సూర్యకాంతితో పిల్లల కు బుద్ధి వికాసం..ఆరోగ్యం.జరుగుతుందని పెద్ద లు భావిస్తారు.రెండవ రోజు పండుగ..సంక్రాంతి..ఉత్తరాయాన పుణ్యా కాల మైన సంక్రాంతి అంటే..సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు..ఆనాటితో దక్షిణాయాన ముగిసి..ఉ త్తరాయణం ప్రారంభమవుతుంది.ఇది మహాపుణ్య కాలమని..ఈ సమయంలో మరణించేవారు స్వర్గానికి వెళ్తారని భావిస్తూ పి తృ దేవతలకు తర్పణం చేయడం..దానం చేయడం సంప్రదాయంగా ఎంచు కుంటారు.అంతేగాక ఎల్ల కాలం సుమంగళిగా ఉండాలని మహిళలు సుగంధి ద్రవ్యాలను దానం చేస్తారు.సంక్రాంతి రోజు



చిన్నవారు..పెద్దలకు దండం పెట్టి ఆశీర్వాదం పొందడం వలన మొక్కులు పండుగ అని కూడా పిలుస్తారు.ఇక మూడోవ రోజు జరుపు కునేది కర్షకులకు..రైతులకు ప్రీతి పాత్రమైన కనుమ.. కనుమ.. సంక్రాంతి ఆ నందాన్ని పశుపక్షాదులు కూడా పొందాలన్న ఉద్దేశంతో కనుము రోజున వాటికి పూజ చేస్తారు.హరిదాసు..నీ జాడ ఎక్కడ..హరిలో రంగ హరి..శ్రీముద్ర రామణ గోవిందా హరి..అంటూ భక్తి రస సంప్రదాయాల తో రాగ యుక్తంగా పాట పాడుతూ..గజ్జలు కట్టిన కాళ్లతో లయబద్ధంగా చిం దులు వేస్తూ సంక్రాంతి మాసంలో పల్లె వాకిట పలకరించే హరిదాసులంటే తె లుగు నాట తెలియని వారు ఉండరు.ఇది ఒకప్పటి మాట..కానీ నేటి తరాని కి వీరి గురించి



లోగడ మనకు హరిదాసులు ఉండేవారని తెలుసా అంటూ వి వరించాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.జోష్ తగ్గిపోతుందా ఒకప్పుడు సం క్రాంతి వచ్చిందంటే చాలు ఇళ్ల ముందు తెల్లారే సరికి హరిదాసులు దర్శనమి చ్చేవారు.కీర్తనలు ఆలకిస్తూ..జనాలను ఆనందపరిచేవారు.తంబోరా..భజన చెక్కలు..మెడలో దండ..కాళ్లకు గజ్జలు..తలపై అక్షయపాత్ర పెట్టుకొని సిని మాలలో నారదునిగా కనిపించేవారు.హరిదాసులు తమ తంబురాను వాయి స్తూ..చేతిలోని చెక్కలతో భజన చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కీర్తనలకు నా ట్యం చేసేవారు.సంక్రాంతి అంటే..పల్లెల్లో ఎక్కువగా కనిపించేది.. గంగిరెద్దుల సందడే..పల్లె గ్రామాలలో కూడా సంక్రాంతి వారం



రోజులు ముందు నుండి గం గిరెద్దులు వారి సందడి చాలా ఎక్కువగా ఉండేది.మారుతున్న సమాజంతో పాటు ప్రజలు కూడా బిజీ కావడంతో సంక్రాంతి సందడి ఏమి కనిపించడం లే దు.గంగిరెద్దుల వారి చప్పుడులే కనిపించడం లేదు.అప్పట్లో పెద్దలు అందరూ వారిని ఎంతో ఆప్యాయతంగా దానాలతో ఇచ్చి పంపించేవారు.గంగిరెద్దుల వారి హంగులు..శృతి..సన్నాయి బూర..డోలు..చేతిలో కంచుతో చేయబడిన చిన్న చే తిగంట..వేషధారణలో నెత్తికి రంగుల తలగుడ్డ..మూతి మీద కోరమీ సాలు..చెవులకు కమ్మల జోడు..వారు వీరు ఇచ్చిన పాతకోటు..భుజం మీద కండు వా..చేతికి వెండి మురుగులు.. నుదుటన పంగనామంతో పంచ కట్టు కట్టి ఆకర్షణీయంగా తయారవుతారు.గంగిరెద్దులను చక్కగా అలంకరించి ఇంటింటికి తిప్పుతూ అయ్యవారికి దండం పెట్టు..అమ్మగారికి దండం పెట్టు అంటూ వివిధ భంగిమలలో నృత్యాలు చేస్తూ దానం స్వీకరిస్తారు.గంగిరెద్దు ల ఆటల తో పల్లెలన్నీ కనుల పండుగగా ఉంటాయి.ఇంటిల్లిపాది చుట్టాలతో కళ కళ లాడుతూ సంబరాలు జరుపుకునేవారు.ప్రస్తుతం మాత్రం మారిన టె క్నాలజీతో ఫోన్లను చేత పట్టుకొని..పెద్దవారి నుండి చిన్నవారి వరకు వాటిలో నిమగ్నమై పోవడం విచారకరమనే చెప్పొచ్చు.మానవ సంబంధాలకు విలువ లను ఇస్తూ సాంప్రదాయ కళలను..కులవృత్తులను కాపాడవలసిన బాధ్యతా ప్రతి ఒ క్కరిపై ఉంది.

## వికారాబాద్ - బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమనాథ్ స్వాభిమాన్ణ ప్రత్యేక పూజలు



నేటి శుభోదయ వికారాబాద్ 10 జనవరి : వికారాబాద్ మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, సోమనాథ్ ఆలయంపై 1025లో జరిగిన దాడికి 2026 నాటికి 1000 సంవత్సరాలు పూర్తవుతున్న



సందర్భం, అలాగే 1951లో డా. బాబు రాజేంద్రప్రసాద్ గారి చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో 'సోమనాథ్ స్వాభిమాన్ణ పేరుతో ప్రత్యేక పూజలు



నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం వికారాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ. సదానంద రెడ్డి గారు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, సోమనాథ్ ఆలయం భారత సంస్కృతి, ధర్మబలం, ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు ప్రారంభించిన 'సహస్ర సంకల్ప యాత్ర' దేశవ్యాప్తంగా ఈ చారిత్రక సందర్భానికి మరింత ప్రాధాన్యం చేకూరుస్తోందని అన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో బీజేపీ నాయకులు ప్రశాంత్, సురేందర్ రెడ్డి, రామస్వామి, సంతోష్, రాజు, నర్సింలు, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సెయోక్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కి 31మంది శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో వర్చువల్ గా నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌లో సెయోక్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థలో 31 మంది విద్యార్థులు వార్షికంగా రూ.6 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మి నారాయణ తెలిపారు. సెయోక్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హెచ్.ఆర్. మౌనిక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, కోడింగ్ మరియు తాజా టెక్నాలజీలపై అవగాహన పెంపొందించుకోవాలి. నిరంతర అభ్యాసమే విజయం సాధించడానికి ప్రధాన ఆయుధం అని సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ శ్రీ చైతన్య యజమాన్యం విద్యార్థులపై చూపుతున్న విశేషమైన శ్రద్ధ వల్ల రికార్డు స్థాయిలో ప్రాంగణ నియామకాలు జరుగుతున్నాయి అని రాబోయే రోజులలో మరిన్ని ప్రాంగణ నియామకాలు జరపడానికి కావాల్సిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియపరిచారు. కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రాంగణ నియామకలలో సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందిస్తూ, వంద శాతం నియామకాలు జరిగేలాగా చర్యలు తీసుకున్నట్లు తెలియపరిచారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు ప్లేస్మెంట్ అవకాశాలకు సిద్ధమవ్వడానికి మాక్ ఇంటర్వ్యూలు, టెక్నికల్ ట్రైనింగ్‌లు నిర్వహిస్తున్నాము. ఈ కృషి ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో స్థానం సంపాదిస్తున్నారు" అని అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు పొందడానికి కావలసిన శిక్షణ ను ప్రథమ సంవత్సరం నుంచి ఇస్తున్నామని, అది విద్యార్థులకు ఎంతో తోడ్పాటు ఇస్తుందని ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ ఎన్నికైన విద్యార్థులకి అభినందనలు తెలిపారు.

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు
### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియో గించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగు తుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

### అభివృద్ధి సంక్షేమంలో ఎక్కడా తగ్గడం లేదు

### పాలేరు నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: "రెండేళ్ల క్రితం మీరు ప్రజా ప్రభుత్వం కావాలని నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఆనాడు మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని పాలేరు నియోజకవర్గంలో ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో రూ. కోటి రెండు లక్షల యాభై వేల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నడిమితండాలో రూ. 77.10 లక్షలు, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలు, జలగంనగర్‌లో రూ. 29.30 లక్షలు, బారుగూడెంలో రూ. 24.27 లక్షలు, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను పట్టించుకోలేదని, రేషన్ కార్డులు అడిగితే మొహం చాటేశారని మండిపడ్డారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులే ఇవ్వకుండా దగా చేసిన గత పాలకుల తీరును ఎండగడుతూ తమ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ కార్డులు అందజేయడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో హాస్టళ్లలో పేద పిల్లలకు సరైన తిండి పెట్టలేదని, తమ ప్రభుత్వం వచ్చాక డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి పేద విద్యార్థులకు అండగా నిలిచామని వివరించారు. ?సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని, ఈ ప్రక్రియ దఫాలవారీగా నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవారికి ఎల్లవేళలా అండగా ఉండే విధంగానే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లోనూ ప్రజల దీవెనలు ఇలాగే కొనసాగాలని కోరారు.




## ఓటమి గెలుపు కోసం వేసే మొదటి అడుగు

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**(నేటి శుభోదయ):** ఈరోజు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు మర్పల్లి మండలం దార్గులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి కృష్ణ గారిని, బిల్కల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నర్సింలు గారిని మరియు మల్లికార్జునగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నిర్మల శేఖర్ గారిని కలిసారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై, పలు రాజకీయ విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ శ్రేణులు ఎక్కడ దిగులు చెందరాదు, రాబోయేది మన ప్రభుత్వమే కాబట్టి రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లాలి. గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉంది అందుకే సర్పంచ్ అభ్యర్థులకు ఆ మేరకు ఓటు శాతం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనతో రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. కేసిఆర్ గారి పాలనలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరు. మళ్ళీ కేసీఆర్ గారు వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# శబరిమల అయ్యప్ప స్వామి శోభాయాత్ర కు తెలంగాణ వాసుల ఎంపిక

### ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, అలంగడ్ యోగం ట్రస్ట్ పోషకుడు డాక్టర్ టి.వి.పుల్లం రాజు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేరళ రాష్ట్ర లోని శబరిమల అయ్యప్ప స్వామివారి ఆభరణాల శోభాయాత్ర కు అలంగడ్ యోగం ట్రస్ట్ యోగం పెట్ట పురప్పడ్ శోభాయాత్ర ఈనెల పదకొండవ తేదీ ఆదివారం అలువాలోని మణప్పురం మహాదేవుని ఆలయం నుండి ప్రారంభమై ఎరుమేలి పెటతుల్లి కి నాందిగా ఆలంగాడ్ యోగం పెట్టా కెటాల్ మీదుగా ఎరుమలీ చేరుకుంటుందని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి వి పుల్లంరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుండి 25 మంది సభ్యులను ఎంపిక చేసి ఆహ్వానం పంపినట్లు తెలిపారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు కానుకలను ఊరేగింపుగా తీసుకొని వెళ్ళు ఆచారాన్ని పెట్ట పురప్పుడ్ అంటారు. అయ్యప్ప తండ్రి శివునికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలంగాడ్ యోగం ట్రస్ట్, అయ్యప్ప తల్లి అయిన విష్ణుమూర్తి ని మోహిని గా సూచిస్తూ అంబలపూజ యోగం తో పాటు పెట్ట తల్లల్ ఆచారాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. అయ్యప్ప ఆలంగాడ్ మరియు అంబలపూజ నుండి యోధుల సహాయంతో రాక్షస రాజు అయిన ఉదయనన్ ను ఓడించిన యుద్ధాన్ని పెట్టపురప్పడ్ గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమం లో అలంగాడ్ యోగం సభ్యులు తెల్లని ధోతి ధరించి వీభూది చందనం పూసుకొని అయ్యప్ప చిహ్నం తో కూడిన గొలక ( శ్రీ ధర్మశాస్త యొక్క వెండి ప్రతిరూపం) మరియు నీలి రంగు జెండా ను తీసుకొని వెళతారు. ఈ ఊరేగింపు కు అంబలపూజ యోగం నాయకత్వం వహిస్తుంది. తరువాత ఆలంగాడ్ యోగం యుద్ధం లో జరిగిన సంఘటన క్రమాన్ని సూచిస్తుంది అయ్యప్ప స్వామి పుట్టి పెరిగిన పందల రాజ్యం కుటుంబీకులు ద్వారా పెట్ట తుల్లల్ ఆచారాన్ని నిర్వహించడానికి అలంగాడ్, అంబలపూజ యోగాలు అధికారం పొందాయి. ఆలంగాడ్ యోగం యొక్క పెట్ట పురప్పుడు శబరిమల యాత్రలో ముఖ్యమైన భాగం. భక్తి, యుద్ధ సాంప్రదాయాలాలను కలిగి యుద్ధం సూచిస్తూ అలంగాడ్ యోగం పేట పురప్పుడు శబరిమల యాత్రలో అంతర్ భాగం గా ఉంది. ఇది శబరిమల ప్రధాన ఆలయం తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి. ఇంతటి మహాత్కార్యంలో పాల్గొనే అవకాశం తెలంగాణ వాసులకు దక్కడం అదృష్టం అన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి కేటీఆర్

### ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్

### మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న : మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ దిశానిర్దేశం మేరకు వచ్చే మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే ప్రక్రియకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల పైన కేటీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే లు కందాల ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, చంద్రావతి, హరిప్రియ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ లైబ్రరీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు మంజుల, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డబిల్ గుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ--యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చని అన్నారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి , మండల బిజెపి అధ్యక్షులు యాదిష్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.



# కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న

### ట్రేసా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, హాజీపూర్ ఎం.ఆర్.ఓ శ్రీనివాసరావు దేశ్ పాండే




మంచిర్యాల జనవరి 10, నేటి శుభోదయ బ్యూరో: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హాజీపూర్ మండలం ముల్కల గ్రామంలో వెలిసిన స్వయంభు విజయదుర్గ మాత అమ్మవారిని హాజీపూర్ తాసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే శనివారం కుటుంబ సమేతంగా దర్శించారు.. అనంతరం అభిషేకం మరియు కుంకుమార్చన సేవలతో పాటు కుటుంబ ప్రత్యేక పూజలు చేసిన హాజీపూర్ తాసిల్దార్.. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. అమ్మవారి కృపా కరుణ కటాక్షాలు అందరి కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని దేవాలయ అర్చకులచే వేదమంత్రాలు నడుమ ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందని. ఈ స్వయంభు విజయదుర్గా మాత దేవాలయం ప్రాముఖ్యత దినదినం ప్రజల్లోకి వెళుతుందని నూతనంగా ఏర్పడిన ఈ దేవాలయం అభివృద్ధి కి ప్రతిష్టలు పెరుగుతున్నాయని అన్నారు..

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ, హరిదాసుల ఆటపాటలతో, భోగిమంటలతో అంబరాన్నంటేలా




సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, బొమ్మల కొలువు, పిండి




వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయలతో అందరిని ఆకట్టుకున్నాయి. బంతిపూలు, చెఱుకు గడలు, మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది. సంక్రాంతి సంబరాలలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు




పాల్గొని మాట్లాడుతూ సూర్యభగవానుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా, గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి, మకరసంక్రాంతి, కనుమని జరుపుకుంటామంటూ పతంగుల మాదిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులను, గురువులను మరచిపోకుండా విద్యను అందించిన స్కూల్‌కు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలు, సంస్కృతి, సాంప్రదాయలు అందిస్తూ పండుగల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా ప్రణాళికలు చేస్తున్నామంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కొండా అన్విత మాట్లాడుతూ పండుగల ద్వారా గ్రామీణ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేస్తూ నాణ్యమైన విద్యను అందించడం రెజొనెన్స్ శ్రీనగర్ ప్రత్యేకత అంటూ నేను ఇదే స్కూల్‌లో చదివి నేడు డాక్టర్‌గా తీర్చిదిద్ద బడినానని విద్యార్థులందరూ సాంస్కృతిక విలువలను నేర్చుకుంటూ ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి వెళ్ళి మంచి సమాజ నిర్మాణానికి దేశాభివృద్ధికి పాటుపడాలని అంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, చిన్నారులకు భోగి పండ్లు పోసి, హారతి ఇచ్చి, హరిదాసులకు ధాన్యం దానం చేసి చిన్నారులు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంతో



కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

# సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

### దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు

### సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.

పోలీసుల సూచనలు

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్దులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

### పాఠశాల ప్రాంగణాల నిండా ముగ్గుల తోరణాలు

### ఆకట్టుకున్న బొమ్మల కొలువు

### భోగి మంటలు, తెలుగింటి పిండి వంటలు, సాంప్రదాయ దుస్తులతో సందడే సందడి










గాలిపటాలు, చెరుకు గడలు, డు డూ బసవన్నలతో హుషారు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. భోగి, సంక్రాంతి, కనుమ సంబురాలు పాఠశాలలో హోరెత్తాయి. పాఠశాల ప్రాంగణాల నిండా ముగ్గుల తోరణాలు కనువిందు చేశాయి. విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేయగా చిన్నారులకు భోగిపండ్ల వేడుక సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. బొమ్మల కొలువుతో చిన్నారులు హుషారుగా గడిపారు. హరిదాసులు, డు డూ బసవన్నలతో అలరించారు. సాంప్రదాయ తెలుగింటి పిండి వంటలు తయారుచేసి అందరికీ పంచి ఆత్మీయ ఆనందాన్ని కలుగజేశారు. చీరకట్టు, పంచ కట్టులతో చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో కలియ తిరుగుతూ హుషారుగా గడిపారు. పంట పొలాలలో రైతన్నలు నిర్వహిస్తున్న ప్రక్రియల సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెరుకు గడలు, మామిడి తోరణాలతో పాఠశాల ఆవరణమంతా అలంకరించి సంక్రాంతి సంబురాలను నయనానందకరంగా నిర్వహించారు. తెలుగు జానపద గేయాలకు విద్యార్థులు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. గాలిపటాలు ఎగరవేస్తూ విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. మూడు రోజుల పెద్ద పండుగ సంక్రాంతి వేడుకలతో విద్యార్థులు మురిసిపోయారు. విద్యార్థుల తల్లులకు, మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు పలు సామాజిక అంశాలపై వేసిన రంగవల్లులు ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబురాలను మూడు రోజులపాటు నిర్వహించుకుంటున్నాముమన్నారు. భోగి మంటలు అందరి జీవితాలలో నూతన ఉషస్సులను




నింపుతున్నాయని , సంక్రాంతి సంబురాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తున్నాయి అన్నారు అబశ్రీశ్రీ. కనుమ పర్వదిన వేడుకలు అన్నదాతల జీవన నేస్తాల స్వాంతనను దశదిశలా చాటి చెప్పుతున్నాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఏకైక పర్వదినం సంక్రాంతి అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతున్నదని ప్రకృతి పరంగా కాలగమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వరకు ప్రయాణిస్తూ సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి నూతన కాంతులను అందించే ప్రస్థానం నవ ఉషస్సులను నింపుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రైతు ప్రాముఖ్యతను చాటిన విద్యార్థులు



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: ముత్యాల ముగ్గులు, భోగిమంటలు, కనుమ కోలాహలం, చిన్నారుల ఆటపాటలతో ఇప్పలపల్లి గ్రామంలోని వీఐపీ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల



శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటే దేశం బాగుంటుందని పేర్కొన్నారు. సంక్రాంతి వైభోగాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించిన విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ వెంకటకృష్ణను ఆమె అభినందించారు. ముత్యాల ముగ్గుల పోటీల్లో విజేతలైన తల్లులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు పాల్గొన్నారు.

## వెల్జాల్ వేదాద్రి దేవాలయానికి 500 కుర్చీలు బహుకరించిన గ్రామ ఉపసర్పంచ్

### వెల్జాల్ గ్రామ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్ కుమార్



జనవరి 10 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై వలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయానికి 500 కుర్చీలు బహుకరించిన గ్రామ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,విజయ్ కుమార్ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు శివ చెన్నయ్య,శివ బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా, వారి కొడుకు, కోడలు, శివ విజయ్ కుమార్,శివ విజయలక్ష్మి వేదాద్రి ఆలయం ధర్మకర్త జి,శ్రీనివాసమూర్తికి సమక్షంలో దేవాలయాంలో భక్తులు కూర్చోవడానికి 500 కుర్చీలు అందజేసి స్వామి పై తన భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ.సిఎల్ శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఏఎంసి డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి నాయకులు,మూల్లాల్,గోపాలకృష్ణ, వారణాసి వెంకటేష్,కుమ్మరి బుచ్చయ్య,పెంటయ్య గౌడ్,సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూర్ మండల కేంద్రంలోని ఉషోదయ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులంతా కలిసి శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు



ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో చివరి రోజున అంతా కలిసి ముందస్తుగా భోగి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బాలికలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. దీంతో



బాలికలంతా ఇంటి వద్ద నుండి రకరకాల ముగ్గులు తీసుకుని వచ్చి పాఠశాల లో సంక్రాంతికి సంబంధించిన ముగ్గులు వేసి అందరినీ అబ్బురపరిచారు. అనంతరం పూజ చేసి పొంగలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా మండలంలోని ప్రజలందరికీ పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. చిన్నారులకు భోగి పండ్లతో తలంబ్రాలు పోసి బాగా చదువుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. భోగి మంటలు వేసి విద్యార్థులు,ఉపాధ్యాయునులు అంతా కలిసి మంటలు చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులంతా సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింపజేశారు. ముగ్గుల పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే వెంకటేశ్వరరావు, చింతన బోయిన నరసింహారావు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడాదిలో ప్రజలందరికీ తాగునీరు..!

### జల్ జీవన్ మిషన్ పనులు పరుగులు..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





వెల్దుర్తి : ఆర్ సి ఇన్చార్జి జనవరి 10; నేటి శుభోదయ: నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ.800 కోట్లతో నిర్మిస్తున్న జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ ద్వారా ప్రజలందరికీ రక్షిత తాగునీటిని అందించబోతున్నామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి వెల్లడించారు. శనివారం మండల పరిధిలోని మండాది గ్రామం, బోదెలవీడు రోడ్డులో జల్ జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైప్ లైన్ పనులకు ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి ఎద్దడితో దశాబ్దాలు కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ ఇబ్బందుల పరిష్కారానికై శ్రీ పొట్టి శ్రీరాములు జల్ జీవన్ మిషన్ అని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పెద్ద మొత్తంలో తాగునీటి పైపులు అందుబాటులోకి వచ్చాయని, భూమిలో వాటిని అమర్చే పనులు ఇప్పటికే



మొదలుపెట్టామని ఆయన వివరించారు. ప్రజలకు తాగు, సాగు నీరు, మౌలిక వసతులు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎక్కడ రాజీపడడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి సి ఎల్ క్రికెట్ సీజన్ 2 విజేతగా కూనవరం




(చింతూరు డివిజన్ నేటి శుభోదయ): నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో సంతపాకల క్రికెట్ గ్రౌండ్ నందు చింతూరు క్రికెట్ అసోసియేషన్(సి సి ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రెజ్ బాల్(మ్యాచ్ బాల్ )క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజేతగా కూనవరం నిలిచింది.ఈ క్రికెట్ టోర్నీ ని ఐపిల్ తరహాలో చింతూరు డివిజన్ లో మంచి ప్రతిభ కనపరుస్తున్న క్రీడాకారులను వేలం వేసి ఎంపిక చేసుకుని చింతూరు లైన్స్, ఆర్ జె స్ట్రైక్ నిమ్మల గూడెం,యటపాక వారియర్స్, అడవి వెంకన్న గూడెం యారో, వీఆర్ పురం వారియర్స్, చాలెంజర్స్ యటపాక ,జంపు సి సి కుమ్మూరు,కూనవరం కింగ్స్ జట్లుగా విభజించి లీగ్స్ పద్దతిలో ఈ టోర్నీ నిర్వహించగా కూనవరం కింగ్స్ , ఆర్ జే స్ట్రైక్స్ నిమ్మల గూడెం జట్లు ఫైనల్ కు చేరుకోగా ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచిన కూనవరం బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ చేసిన ఆర్ జే స్ట్రైకర్ 16 ఓవర్లలో 97 పరుగులుచేసి ఆలౌట్ అవ్వడంతో 98 పరుగుల లక్ష్యచేదనతో బ్యాటింగ్ దిగిన కూనవరం జట్టు 14.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి సి పి ఎల్ టోర్నీ సీజన్ 2 విజేత గా నిలిచింది. టోర్నీ ఫైనల్ లో బౌలింగ్ లో రాణించిన రామకృష్ణ దొర 3 ఓవర్లలో 10 పరుగులు ఇచ్చి 5 వికెట్లు సాధించడంతో మాన్ అఫ్ ద మ్యాచ్ నిలిచారు . అనంతరం టోర్నీ నిర్వాహకులు ముఖ్య అతిథులైనా చింతూరు ఎ ఎస్ పి బొడ్డు హేమంత్, టి డి పి మండల అధ్యక్షులు జే కె సి టి చైర్మన్ జమాల్ ఖాన్ , చింతూరు డి ఎఫ్ ఓ, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ వేణు గోపాల్,కోచ్ సుబ్బు,సాలు సీనియర్ పాత్రికేయులు శౌకత్ , చంటి చేతులమీదుగా విజేతలగా నిలిచిన జట్లకు విన్నర్ రన్నర్ కప్ లతో పాటు మొదటి బహుమతి గా రూ.50 వేలు ద్వితీయ బహుమతి రూ. 30వేలు – దాతల సహాయంతో అందించారు. టోర్నీ బెస్ట్ బ్యాటర్ గా ఆర్ జే స్ట్రైక్స్ నుండి గాంధీ 9 మ్యాచ్ లకు 245పరుగులు, బెస్ట్ బౌలర్ గా కే రమేష్ ఎ వి గూడెం 8ఇన్నింగసులకు 18 వికెట్లు, బెస్ట్ ఫీల్డర్ (క్యాచ్)దుర్గ ప్రసాద్ చింతూరు లైన్స్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ ఉదయ భాస్కర్ ఎ వి గూడెం, బెస్ట్ కీపర్ గాంధీ ఆర్ జే స్ట్రైక్స్ ,ఎమర్జింగ్ ప్లేయర్ సాకేత్ ఎ వి గూడెంకు బహుమతులు అందజేశారు.ఈ బహుమతి కార్యక్రమంలో సి సి ఎ కమిటి సభ్యులు గణేష్,ప్రదీప్ ,బుచ్చిరాజు,శంకర్, దసరద్,రాజేష్ రెడ్డి,బిట్టు,గంగారాజు, దుర్గ,హరి, షాహిద్,హాసన్ అలీ,కిషోర్,అలీ ,స్టీఫెన్,గణేష్ గద్ద,ప్రశాంత్, ప్రవీణ్, రాజు, రాకేష్ ,హర్షతదితరులు పాల్గొన్నారు.

## విద్యా నగర్ కాలనీలో 4 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం

### – రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### గత 2 సంవత్సరాలలో విద్యా నగర్ అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు మంజూరు

### ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్ విద్యానగర్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యానగర్ కాలనీలో 4 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైయిన్ ల నిర్మాణం చేపట్టామని, వచ్చే సీజన్ నాటికి ఒక మీటర్ కూడా గ్యాప్ లేకుండా పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్ విద్యానగర్ లో పర్యటించి 4 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యానగర్ కాలనీలో 4 కోట్ల రూపాయలు విలువ గల 20 సిసి రోడ్లు, 13 సిసి డ్రైయిన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. విద్యానగర్ కాలనీ ఏర్పడి 10 నుంచి 15 సంవత్సరాలు గడిచినా గత పాలకులు గంపెడు కాంక్రీట్ అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం గత 2 సంవత్సరాలలో 12 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేశామని అన్నారు. వచ్చే సీజన్ నాటికి ఒక మీటర్ ఖాళీ లేకుండా విద్యానగర్ కాలనీలో సిసిరోడ్లు,డ్రైయిన్లు నిర్మిస్తామన్నారు. పేదలకు సంక్షేమం అందించడం లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. గ్రామాలు, పట్టణాలలో మౌళిక వసతుల కల్పన, సాగు నీరు, త్రాగునీటి సరఫరా పనులు ప్రాధాన్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 4 కోట్ల రూపాయల విలువ గల 3.2 కిమి సిసి రోడ్లు, 1.5 కిలో మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం ఒకటవ డివిజన్ లో 9 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, సాచురేషన్ పద్ధతిలో డివిజన్ మొత్తం సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డుపడితే తోలు తీస్తాం..!

### కుప్పంతో సమానంగా అభివృద్ధి పరుగులు ..!

### అరాచక శక్తులకు అభివృద్ధితోనే సమాధానం..!

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..

మాచర్ల: మాచర్ల ఆర్ సి ఇన్చార్జి జనవరి 10; నేటి శుభోదయ: సర్వతోముఖాభివృద్ధి వైపు నియోజకవర్గం పరుగులు పెడుతున్న వేళా రాజకీయంగా కుట్రపన్ని అడ్డుకోవాలని చూస్తే తోలు తీస్తాం అని వైసీపీ సోషల్ మీడియా మూకలను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో పలు అభివృద్ధి పనులు పట్టాలెక్కిన తరుణంలో వాటిని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు జల్ మిషన్ పథకం ద్వారా రూ. 1200 కోట్లతో భారీ వాటర్ గ్రిడ్ ను నెలకొల్పి.., నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ మరో ఏడాదిలో తాగునీరు అందించబోతున్నామని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున వాటర్ పైప్స్ అందుబాటులోకి వచ్చాయని..., ఆ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు హడలిపోతున్నారని ఎద్దేవా చేశారు. నాడు పిన్నెల్లి సోదర్ల అరాచకాన్ని చూసిన ప్రజలు.., నేడు కూటమి ప్రభుత్వ హయంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రశంసిస్తున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న మౌళిక వసతుల అభివృద్ధిని చూసి.., వైసీపీ నేతలకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. దమ్ముంటే మాజీలైన గోపిరెడ్డి, పావుకాసు రెడ్డి అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంతో సమానంగా మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.



### అరాచక శక్తులకు అభివృద్ధితోనే సమాధానం..!

వైసీపీ ప్రత్యేక రాజ్యాంగం అంటూ మూకలు సోషల్ మీడియాలో



చేస్తున్న రాద్ధాంతం అంతా అరాచకం, దోపిడి, దౌర్జన్యాలు, శవ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. అటువంటి అరాచక శక్తులకు అభివృద్ధితోనే సమాధానం చెప్తామన్నారు. టీడీపీ సోషల్ మీడియా చూస్తే అంతా అభివృద్ధి, సంక్షేమమే ఉంటుందని.., రాజారెడ్డి రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో సృష్టించిన రక్తపాతానికి ప్రజలు 11 సీట్లు ఇచ్చి జగన్ ను ఇంట్లో కూర్చోపెట్టినా ఇంకా సిగ్గురాలేదని గుర్తు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్ అండ్ కో దళితులను ఊచకోస్తే.., కూటమి ప్రభుత్వం హయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని హక్కున చేర్చుకుంటూ ఆదుకుంటున్నారన్నారు. దళిత మేధావి డాక్టర్ సుధాకర్ కుటుంబానికి నష్టపరిహారం ప్రకటించి, ఆయన కుమారుడికి ఉద్యోగం ఇవ్వడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### మున్సిపల్ ఎంప్లాయిస్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

### క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే...

### మున్సిపల్ కమిషనర్.. ఎమ్మెల్యే రాము టీం సభ్యుల మధ్య... ఉత్సాహభరితంగా జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### సమర్థవంతులు ఉంటే అభివృద్ధి జరుగుతుందనడానికి మున్సిపల్ అధికారులే నిదర్శనం




గుడివాడ, జనవరి10 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): గుడివాడ ప్రజలందరూ సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో అందరం కలిసి గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా మున్సిపల్ ఉద్యోగులు మరియు సచివాలయ సిబ్బంది వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరి రోజు పోటీల్లో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వివిధ క్రీడా పోటీల్లో స్వయంగా పాల్గొని ఉద్యోగులను ఉత్సాహపరిచారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ టీం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము టీం సభ్యులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు.అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరిగిన సాంప్రదాయ క్రీడా పోటీలు, ప్రత్యేక విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రాము బహుమతులను అందించారు . ముందుగా జరిగిన సంబరాల ముగింపు సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ...ఉద్యోగుల్లో ఇంత టాలెంట్ ఉందా అని ఈరోజు ప్రత్యక్షంగా చూశారన్నారు. ఉద్యోగులందరూ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం హర్షనీయమన్నారు. గుడివాడ అభివృద్ధి కోసం ఇదే ఉత్సాహంతో అందరం కలిసి పనిచేస్తున్నామన్నారు. అధికారులు ఉద్యోగులు, తాము అందరం కలిసి పనిచేస్తే ఎంత అభివృద్ధి సాధించుకోవచ్చో గుడివాడలో ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. అందరిని సమన్వయం చేస్తూ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న కమిషనర్ మనోహర్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అభినందించారు. అంతరం కలిసి కొత్త ఏడాదిలో మరింత అభివృద్ధి సాధించుకుందామని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య , చేకూరు జగన్మోహన రావు, కడియాల గణేష్, మున్సిపల్ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# చిరుమామిళ్లతో చెలిమి చెదరనిది..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 10 ;నేటి శుభోదయ: వైసీపీ పేటిఎం బ్యాచ్ ఎంత విషప్రచారం చేసినా.., తనతో చిరుమామిళ్ల మధుబాబు తో ఉన్న చెలిమి చెదరనిదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయంగా తనను తట్టుకోలేకపోతున్న తరుణంలో నియోజకవర్గంలో చిరుమామిళ్ల యాక్టీవ్ అవ్వడం జీర్ణించుకోలేక బ్లూ మీడియా, బులుగు బ్యాచ్ తప్పుడు వదంతులను వండివారుస్తోందని క్లారిటీ ఇచ్చారు. రాజకీయంగా కష్టపడి, నష్టపోయిన వ్యక్తి చిరుమామిళ్ల మధుబాబు అని.., ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో మంచి స్థానం కల్పించాలని గతంలోనే ఆయన సిఫార్సు లేఖను సీఎం చంద్రబాబుకు అందజేసానన్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించి ఆయనకు పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ పదవీని అందించిందని చెప్పారు. ఎవరు ఎంత కష్టపడినా టీడీపీ ఉన్నతి కోసమేనని, జెండా కోసం అందరూ పాటుపడాల్సిందేనని వివరించారు. ఇప్పటికైనా లేనిపోని దుష్ప్రచారాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..!







వెల్దుర్తి: ఆర్సి ఇన్చార్జి జనవరి 10; నేటి శుభోదయ: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. భూ వివాదాలు, రెవిన్యూ సమస్యలు, నూతన పింఛన్ల మంజూరు వంటి అనేక సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో సమస్యను ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై స్పందించిన ఆయన.., తక్షణమే పరిష్కరించాలని సంబంధింత శాఖాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం మహేశ్వరం ఏఈ చక్రపాణి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో.. మహేశ్వరం ఏఈ చక్రపాణి మాట్లాడుతూ... 220 కె.వి ప్యాబ్ సిటీలో మరమ్మతుల దృష్ట్యా మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియా, ఫ్యాబ్ సిటీ ఇండస్ట్రియల్ ఏరియా, ప్లాస్టిక్ పార్క్, చిర్పల్, రెన్యు సిస్, వెస్ట్ కోస్ట్, ప్రీమియం, అమెజాన్, సుజెన్ మెడికేర్ ఇండస్ట్రియల్ ఏరియాలలో ప్రజయ్, ఇమామ్ గూడ, మంఖాల్ మరియు హర్ష గూడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున వినియోగదారులు సహకరించగలరు మహేశ్వరం ఏఈ చక్రపాణి తెలియజేయడం జరిగింది

# బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు- 2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## హైదరాబాద్ బీట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్ లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్ కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు











ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్మెంట్ అవార్డ్స్ - 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్మెంట్ అవార్డ్ 2026 ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.

# లద్నాపూర్‌లో గ్రౌండ్ పనులు పూర్తి చేసిన

## - సర్పంచ్ వనం రాం చందర్

## సంతోషం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు



మంథని/రామగిరి , జనవరి -10, నేటి శుభోదయ: సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో గ్రామాలకు వచ్చే యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రామగిరి మండలం లోని లద్నాపూర్ గ్రామంలో క్రీడా మైదానం పునరుద్ధరణ పనులు చేపట్టారు. గ్రామంలోని పోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న మైదానాన్ని సర్పంచ్ వనం రాంచందర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడాకారులకు అనువుగా తీర్చిదిద్దారు. సింగరేణి అధికారులతో సమన్వయం చేసుకొని, వారి సహకారంతో జేసీబీ యంత్రం ద్వారా మైదానంలో ఉన్న పిచ్చిమొక్కలు, రాళ్లను తొలగించి గ్రౌండ్‌ను చదును చేయించారు. ప్రతి ఏటా సంక్రాంతి సెలవులకు పట్టణాల నుండి విద్యార్థులు, యువత గ్రామానికి వస్తారని, వారందరూ శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో పాల్గొనేందుకు ఈ మైదానం ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యతని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు సభ్యురాలు చిప్ప లావణ్య సతీష్, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చేస్తున్న కృషిని అభినందించారు. క్రీడా మైదానం అందుబాటులోకి రావడంతో గ్రామ యువత హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖమ్మం ఉమ్మడి జిల్లా పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న చేసింది శూన్యం
- హైదరాబాదులో పార్టీ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలతో సమావేశమైన కేటీఆర్
- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఖమ్మంలోని పట్టణల ప్రజలు కాంగ్రెస్ కి బుద్ధి చెప్పడం ఖాయం
- రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుంది?
- రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పట్టణాలకు ఇవ్వని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీనే
- రెండు సంవత్సరాల్లో పట్టణాలకు ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ సవాల్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లా పార్టీ శ్రేణులతో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాలో జరగనున్న పురపాలక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలి అని కేటీఆర్ స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుధ్యం నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదన్నారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. తమ మంత్రి పదవులను కేవలం తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజలను పట్టణాలను గాలికి వదిలేసారని కేటీఆర్ ఆరోపించారు. 10 సంవత్సరాలు పాటు ఖమ్మం జిల్లాలోని ప్రతి పట్టణం అద్భుతంగా అభివృద్ధి చెందిందని, రెండు సంవత్సరాలలో ఒకటి అరా తప్పించి ఎక్కడ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పట్టణాలలో చేపట్టలేదని కేటీఆర్ అన్నారు. ముగ్గురు మంత్రులు ఆయా పట్టణాల్లో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముగ్గురు మంత్రుల వైఫల్యాలే ప్రధాన ఎజెండాగా పట్టణ ఎన్నికల్లో ప్రజల్లోకి పోవాలని సూచించారు. ముగ్గురు మంత్రులు గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతూ మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగు తుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో జిల్లాలోని పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నేతలు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత హరీష్ రావు కూడా పలు అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. సమిష్టిగా కృషి చేసి ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను వివరించొ ప్రభుత్వం పైన తీవ్రమైన వ్యతిరేకత, బీఆర్ఎస్ కి అనుకూల వాతావరణం ఉన్నదని తెలిపారు.

# తెలుగు మహిళలసంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

## చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు

## ఐదో వార్డ్ లో ఉత్సాహంగా ముగ్గుల వేసిన మహిళలు

## అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు









వైరా నేటి శుభోదయ: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐదో వార్డులో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని సందడి చేశారు. ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ముగ్గుల పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిలుగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు విచ్చేశారు గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రంగవల్లికలు నిలుస్తాయని రంగవల్లులు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను కూడా వెలికి తీస్తాయని అన్నారు సంస్కృతి సాంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయని నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ జాతీయ సమైక్యతను అనుసరిస్తూ మన సాంప్రదాయాలను గౌరవించు పోవడం కోసమే ఈ ముగ్గుల పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు ప్రథమ బహుమతిని పర్సా నందిని 3000 రూపాయలు ద్వితీయ బహుమతి జి లీలావతి 2000 రూపాయలు తృతీయ బహుమతి అనిత 1000 రూపాయల లను గెలుచుకున్నారు కన్సోలేషన్ బహుమతులు 10 మంది మహిళలకు అందించారు . ప్రోత్సాహక బహుమతులు కూడా అందించారు ఈ ముగ్గులు పోటీల్లో 53 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందించారు ఈ బహుమతి ప్రధానోత్సవం లో క్లబ్ కోశాధికారి గద్దె నీరజ నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు మిట్టపల్లి సత్యం బాబు సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ వజ్జినే పల్లి చక్రవర్తి ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు మడిపల్లి కృష్ణ నల్లగొండ నానిమిట్టపల్లి సుధారాణి కొదుమూరు భాగ్యలక్ష్మి రాయల అన్నపూర్ణ బొగ్గవరపు సునీత న్యాయ నిర్ణేతలుగా రంగా వాసవి రాయపూడి రజిని సుగ్గల మాధవి మిట్టపల్లి మహాలక్ష్మి నిర్వహించారు.

# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ట్రెసా డైరీ ఆవిష్కరణ



మంచిర్యాల జనవరి 10, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు దేశ్ పాండే ఆధ్వర్యంలో నస్పూర్ లోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో (ట్రెసా) తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం తరపున శనివారం జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రెసా డైరీ, క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి పై పనులన్నీ చేసేది జనన, మరణ ధృవ పత్రాలు జారీ చేసేది రెవెన్యూ ఉద్యోగులేనని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకంలో రెవెన్యూ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.. జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు దేశ్ పాండే, జిల్లా కార్యదర్శి వి.వి.ఆర్.కే.డి. ప్రసాద్, ట్రెసా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎల్ కృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి.సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు జె. అశోక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మధుసూదన్, అరవింద్, ట్రెసా జిల్లా, డివిజన్ కార్యవర్గ సభ్యులు, గ్రామ పాలన అధికారుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంటు శ్రీనివాస్, కుంసోత్ శ్రీనివాస్ మరియు పలువురు జిపిఓలు తదితరులు పాల్గొన్నారు..

# భక్తులతో కిక్కిరిసిన వెల్జాల్, వేదాద్రి క్షేత్రం

## వేదాద్రి దేవాలయానికి మంచన్పల్లి సర్పంచ్ లక్ష రూపాయలు విరాళం

## ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి







జనవరి 10 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై వలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి అభిషేకం, స్వామివారికి మహా హోమాలు,లక్ష పుష్పార్చన, వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ,సాయంత్రం,కాకునూరి సూర్యనారాయణ మూర్తి ప్రవచనాలు, భక్తులను ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వానం మేరకు విచ్చేసిన మంచన్ పల్లి సర్పంచ్ మల్లేష్ యాదవ్ వేదాద్రి దేవాలయానికి 1,00,000 ఒక లక్ష రూపాయలు విరాళంగా ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తికి అందజేసి స్వామి పై ఉన్న భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ఏం సి డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,వి ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ చైర్మన్ వారణాసి వెంకటేష్, రిపోర్టర్ విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు!



మంథని, జనవరి-10, నేటి శుభోదయ: మంథని పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ఆదేశాల మేరకు శనివారం ముందస్తు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని,ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో మొదటి బహుమతి విజేత మొలుగూరి కోమల, రెండవ బహుమతి విజేత మాచిడి మంజుల, మూడో బహుమతి విజేత పూదరి స్వాతి,లకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, విజయ క్రాంతి, దినపత్రిక డిస్టిక్ స్టాపర్ కొడారీ మల్లేష్ యాదవ్, మొదటి విజేతకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా కొడారీ మల్లేష్ యాదవ్ మాట్లాడు తూ......రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో భాగంగా మంథని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించిన ఏ గోలపు సంతోష్ గౌడ్, మంథని లక్ష్మణ్,లను ముందుగా అభినందించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళల కు ముందస్తు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలు చాలా అందంగా రకరకాల ముగ్గులు వేశారని అవి ఎంతగానో ఆకట్టుకు న్నాయని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు వేగోలపు సంతోష్ గౌడ్, మంథని లక్ష్మణ్, పాత్రికేయులు పాల్గొని ద్వితీయ, తృతీయ,విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని గౌడ,సంఘం సభ్యులు డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారీ మల్లేష్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంథని గౌడ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వీట్స్ పంపిణీ చేసి విజేతలకు శుభ అభినం దనలు తెలియజేసారు.

# స్థానిక మధువిద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు









వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 అవార్డులో ఉన్న మధు విద్యాలయం ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు మరియు ఆట్ల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆట్ల పోటీలు పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానోతం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లంపాటి వీరభద్రరావు మరియు రంజిత్ పాల్గొని విద్యార్థులతో బహుమతులు అందజేయడం జరిగింది వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మన తెలుగువారి సంప్రదాయం వాటి కట్టుబట్టులను గురించి వారు వివరించడం జరిగినది అదేవిధంగా విద్యార్థులు వేసిన ముగ్గులను తిలకించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యార్థినీలు విద్యార్థులు వాళ్ళు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పబ్లిక్ హెల్త్ - మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ: ఇందూరు నగర అభివృద్ధిని లక్ష్యంగా శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్-మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నగరంలో చేపడుతున్న పలు కీలక అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించి,అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అమృత్--2 పథకం కింద :అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,మ్యాన్‌హోల్స్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ వర్క్స్- వాటర్ ట్యాంకుల పనులు :నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన అన్ని నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి,త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి ఫండ్ (60 కోట్లు) కింద :ప్రతి డివిజన్‌కు కోటి చొప్పున అభివృద్ధి,మరమ్మతు పనుల కోసం టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి,నాణ్యమైన సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలు,కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రామర్తి చెరువు సుందరికరణ :రామర్తి చెరువు సుందరికరణ పనులను వేగవంతం చేసి,ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లు - అధికారులకు సూచనలు :ప్రజా అవసరాలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని,బాధ్యతాయుతంగా,చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు,అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇందూరు నగర అభివృద్ధే లక్ష్యంగా,ప్రజల సంక్షేమమే ఆశయంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి,ఇంచార్జి మున్సిపల్ ఈఈ నాగేష్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో
# ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ ఎస్సీ బాలుర కాంప్లెక్స్ హాస్టల్స్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలకు టీఎన్జీవోస్ నాయకులు, మహిళా వసతి



గృహ సంక్షేమ అధికారిణిలు, వారి తరపున ఒక విద్యార్థి, ఒక వర్కర్ చొప్పున పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంప్రదాయ కళలను ప్రోత్స హించడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, మహిళల సృజనాత్మకతకు ఇవి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.మహిళ వసతి గృహ సంక్షేమ అధికారులకు ముగ్గులు పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చాలా మంచిగా ముగ్గులు వేశారని, ఒక



మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం బాధ్యులకు మరియు హాజరైన ఉద్యోగులకు, విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతకు



చిహ్నంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బాలికల కళాశాల వసతిగృహం నేలకొండపల్లి, రెండవ బహుమతి బాలికల హాస్టల్ (ఏ) ఖమ్మం, మూడవ బహుమతి బిసి బాలికల కళాశాల వసతి గృహం (పాలేరు) ఖమ్మం కి




వచ్చాయి.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ ప్రతి టీం కి 100 రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, రాధికా రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ మృదుల, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, ఫోరం జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, , వసతి గృహ సంక్షేమ అధికారులు ఎం.కోమలి, సిహెచ్ నాగమణి, పి.మాధురి, సరస్వతి, అస్రపునిషా బేగం, సునీత, వరలక్ష్మి, వినోద, పూలన్ దేవి, అనీపూన్, శ్రీలత, శివ, స్టాలిన్, కరుణాకర్,నరేష్, శ్రీనుబాబు, నాలుగో తరగతి సిబ్బంది అంజమ్మ, తిరుపతిరావు, అజారుద్దీన్, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా
# సిసి రోడ్డు శంకుస్థాపన



నేటిశుభోదయ-గోకవరం.: వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గోకవరం మండలం అచ్చుతాపురం



గ్రామంలో సిసి రోడ్ కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంఖుస్థాపన చేశారు.ఇదే గ్రామంలో వేర్వేరు చోట్ల గోకులం షెడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అచ్చుతాపురం ఎస్సీ పేట వద్ద 20 లక్షల వ్యయంతో కూడిన సిమెంట్ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. 4 లక్షల రూపాయల వ్యయంతో కట్టించిన రెండు గోకులం షెడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమ జోడిగా ముందుకు వెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజవర్గ స్థాయి, మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సూరయ్య పల్లి లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్




మంథని, జనవరి-10, నేటి శుభోదయ: మంథని మండలంలోని సూరయ్య పల్లి లో శనివారం సంక్రాంతి



పండుగను పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ ఎస్పిఎల్-8 క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. సర్పంచ్ ఆర్ల నాగరాజు ఉప సర్పంచ్ ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్ వార్డు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, పెద్దపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్, ఎమ్మార్పీఎస్ మంథని సామెల్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్, చెరుకు తోట రమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల గట్టయ్య, జింజర్ల రాజు ,గ్రామ ప్రజలు,క్రీడకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో
## సంక్రాంతి కోడి పందాల బరులను ధ్వంసం చేసిన పోలీసులు..!!

**'శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడే జూదాలు నిర్వహిస్తే కఠిన చర్య తప్పవు..'**

**కోరుకొండ నార్త్ జోను డీఎస్పీ వై. శ్రీకాంత్**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం లోని కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే సంక్రాంతి



పండుగ సందర్భంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్న కోడి పందేలు (సంక్రాంతి బరులు) పై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. శనివారం కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం -- నల్లగొండ రోడ్ పరిసర ప్రాంతాల్లో, కోరుకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పర్యవేక్షణలో




ట్రాక్టర్లు ఉపయోగించి అక్రమంగా ఏర్పాటు చేసిన బరుల స్థలాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ నార్త్ జోను డీఎస్పీ వై. శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ.. కోడి పందేలు నిర్వహించడం చట్టవిరుద్ధం జూదం, మద్యం సేవనం వల్ల శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడే అవకాశముందని ఎటువంటి పరిస్థితుల్లోనూ సంక్రాంతి బరులు, జూదం, పందేలు అనుమతించబోమని శ్రీకాంత్ స్పష్టం చేశారు. అలాగే, బరులు ఏర్పాటు చేసిన వారిపై నిర్వాహకులు, సహకరించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. కోరుకొండ, సీతానగరం, రాజానగరం, గోకవరం మండలాలలోని కోడిపందాల బరులను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాలలోని అనుమతులు లేని ఫ్లెక్సీలు, హోర్డింగులు పై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాము.
**సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి**



గజ్వేల్ నియోజకవర్గం : 10 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ గా గెలిచి నెల రోజుల వ్యవధిలోనే గ్రామం లో ఉన్న యువత కి క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్య, సి సి కెమెరాలకు ఆర్డర్ పెట్టారు రెండు రోజుల్లో బిగిస్తారు. వీధి దీపాల సమస్య లేకుండా లైట్లు ఫిట్ చేపించారు. వర్గల్ నుంచి శాఖరం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను డోజర్ సహాయం తో తొలగించారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం, ఆదర్శ గ్రామం వైపు తనదైన శైలిలో పలు కార్యక్రమాలు చేపడుతూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న మల్లారెడ్డి పల్లి సర్పంచ్ దాసరి విజయలక్ష్మి యాదగిరి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు.

## పొంగులేటి చొరవతో ఊరు మధ్యలో నుండి
# వెళ్లే 11 కెవి విద్యుత్ లైన్ల మార్పిడి



తిరుమలాయపాలెం జనవరి 10 ( నేటి శుభోదయ ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో ఇండ్ల మధ్యలో నుండి ప్రమాదకరంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లని మార్చి పక్కగా వేయడం జరిగినది. యొక్క ట్రాన్స్ఫారం శనివారం నాడు గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో యేండ్ల నుండి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతూ ఇండ్లకు స్లాబులు వేయాలన్న డాబాలు ఎక్కి ఇతర ఏ పనులు చేయాలన్న 11 కెవి విద్యుత్ వైర్లతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న జల్లేపల్లి గ్రామ ప్రజలకు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ప్రత్యేక చొరవతో 11 కెవి వైర్లు మరియు ఇండ్ల మధ్యలో ఉండే పెద్ద ట్రాన్స్ఫారం తొలగించి గ్రామ చివరకు మార్చడం ద్వారా గ్రామ ప్రజలకు మరియు నూతన గృహ నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని పోట్ల కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తురక వేణు వార్డు నెంబర్ తేజావత్ ఉపేందర్, గ్రామస్తులు యంపటి ఎల్లయ్య,వెంగ విద్యుత్తు సిబ్బంది యాదగిరి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక కోటి 30 లక్షలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం



నేటి శుభోదయ జనవరి 10 -వెలుగోడు న్యూస్: వెలగోడు నుండి వేంపెంట కు వెళ్లేందుకు ప్రధాన రహదారిగా ఉన్న బీటీ రోడ్డు ఎన్నో ఏళ్ల క్రితం వేశారు ఆ రోడ్డు వాహనాల రద్దీ తో పూర్తిగా బంగమైంది గతంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయింది ఈ ప్రధానంగా ఈ రహదారి వెంపటి ఏపీ మోడల్ స్కూల్ మరియు కస్తూర్బా స్కూలు ఉంది వంద లాదిమంది విద్యార్థులు టీచర్లు ఈ రహదారి వెంబటి గుంతకందాల గ్రామానికి చెందిన ప్రజలు వేంపెంట గ్రామానికి చెందిన ప్రజలు మద్దూరు గ్రామానికి చెందిన ప్రజలు అనునిత్యం వెలగోడు పట్టణానికి అవసరాల నిమిత్తం వందల సంఖ్యలో వస్తుంటారు రహదారి బంగమైన కారణంగా చాలా మంది కూడా ఇబ్బంది పడ్డారు ప్రస్తుతం ఈ రహదారిని 3. 6 కిలోమీటర్ల మేర రహదారి వేస్తున్నట్టు ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి ఎస్ మనోహర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూటూరులోని రెండు కిలోమీటర్లు ఈ వెలుగోడు వేంపెంట రహదారి 3. 6 కిలోమీటర్లు రోడ్డు కలిపి ఒక కోటి 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయినట్టు తెలిపారు ఈ రహదారి నిర్మాణం అట్లా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రేష్ఠ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాతి సంబరాలు
**కరస్పాండెంట్ సిరిపురం క్రాంతి కుమార్**



మంథని, జనవరి-10, నేటి శుభోదయ: మంథని పట్టణం చైతన్య పురి కాలనీ లోని శ్రేష్ఠ కిడ్స్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఉదయం పిల్లల పేరెంట్స్ మధ్య ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కొండపర్తి అఖిల హాజరు అయ్యి గెలుపొందిన పేరెంట్స్ కు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని లు ముగ్గులతో చాలా అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కరెస్పాండెంట్ సిరిపురం క్రాంతికుమార్, డైరెక్టర్ సిరిపురం హిమబిందు, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.






## విశ్వ భారతీ డిగ్రీ కళాశాల లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అవగాహన కార్యక్రమం



నేటి శుభోదయ వికారాబాద్ 10 జనవరి : వికారాబాద్‌లోని విశ్వ భారతీ డిగ్రీ కళాశాలలో పోలీసు డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మరియు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం అర్థవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం - సమాజంలో చిన్నారులపై లైంగిక వేధింపులు, అమ్మకాలు-కొనుగోళ్ల వంటి అక్రమాలపై విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన కల్పించడం. పోక్సో చట్టం గురించి వివరించడంతో పాటు, ఈ చట్టం యొక్క గంభీరతను, దాని అమలు ప్రక్రియను అందరికీ సులభంగా అర్థమయ్యేలా వివరించారు. విశ్వ భారతీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి గారు తన ప్రసంగంలో, ఇలాంటి కార్యక్రమాలు యువతలో





చట్టపరమైన సమాచారం పెంచి, బాధితులకు ధైర్యం నింపడంలో ముఖ్య పాత్ర వహిస్తాయని చెప్పారు. విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకోవడం సమాజానికి మేలుకలిగించే దిశగా ముందడుగు అని అభిప్రాయపడ్డారు. పోలీసు శాఖ నుండి అలాముద్దీన్ గారు, మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతోంది, దానిపై పోలీసులు ఎలా స్పందిస్తారు అనే విషయాలు తర్కబద్ధంగా వివరించారు. యువత ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద సంఘటనలు జరిగినప్పుడు నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ గారు కూడా సమాజంలో హ్యూమన్ ట్రాఫికింగ్ నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని తెలిపారు. బాధితులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సంస్థల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచడంలో, వారిని బాధితుల తరపున నిలిచే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకంగా నిలిచింది.

## ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలి
**సావిత్రిబాయి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి**
**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉద్యోగ--ఉపాధ్యాయ పురస్కారాలు--2026 కార్యక్రమం శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ---మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,ఆరోగ్యం,యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు.0--3 ఏళ్ల చిన్నారులకు పౌష్టికాహారం,ప్రీ-ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు,యువత కోసం స్కిల్ యూనివర్సిటీ,మహిళల కోసం మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సంకల్పమని అన్నారు.గేమ్స్,జోన్-స్థాయి టోర్నమెంట్ల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా ఉంచే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా,కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు.ప్రభుత్వ స్కూళ్లు ప్రైవేటు స్కూళ్లకు పోటీగా నిలుస్తున్నాయని,పదో తరగతి ఫలితాల్లో శాతానికి శాతం ఉత్తీర్ణత రావడం గర్వకారణమని అన్నారు.మహిళలకు వడ్డీరహిత రుణాలు,ఉపాధ్యాయ నియామకాలు,గృహ నిర్మాణ పథకాలపై ప్రభుత్వ కట్టుబాటు కొనసాగుతోందని వెల్లడించారు.కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్,నాయకులు నరాల సుధాకర్,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,డీఈఓ అశోక్,మాజీ జెడ్పీ చైర్మన్ విఠల్ రావు,కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న,రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో శ్రీ వాసవి మాత 30 వ వసంతోత్సవాలు



మంథని, జనవరి-10, నేటి శుభోదయ: శ్రీ వాసవి మాత దేవాలయం ప్రతిష్ఠించి 30 సంవత్సరాలు పూర్తయిన శుభసందర్భంలో వాసవి దేవాలయంలో శ్రీ వాసవి జీవిత చరిత్ర ఏడు రోజులు సప్తాహంగా కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగా శ్రీ వేమాసుబ్రహ్మణ్యం గుప్త పూలమాల సత్య ప్రవచనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అగ్నిప్రమాద బాధితులకు రాజానగరం నియోజకవర్గ టీడీపీ యువ నేత 'పెందుర్తి అభిరామ్' రూ.10 వేలు ఆర్థిక సాయం.. మరో రూ.10 వేల విలువైన నిత్యావసరాలు అందజేత..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండేపూడి గ్రామంలో అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని రాజానగరం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ శనివారం పరామర్శించారు. గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఉప్పాడ చింతయ్య తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న పెందుర్తి అభిరామ్ శనివారం బాధిత కుటుంబాన్ని స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా 'పెందుర్తి సేవాసమితి' తరపున రూ 10 వేల రూపాయల నగదు, అలాగే మరో పదివేల రూపాయల విలువైన బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు, పెందుర్తి అభిమానులు పాల్గొన్నారు.

## మార్చి 15 నాటికి నిధులను సద్వినియోగపరచాలి..!

### అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్ష..!




వెల్దుర్తి :ఆర్ సి ఇన్చార్జి జనవరి 10;నేటి శుభోదయం: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మంజూరౌతున్న గ్రాంట్ నిధులను ఈ ఏడాది మార్చి 15 నాటికి సద్వినియోగపరచాలని నియోజకవర్గ స్థాయి అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 5 మండలాల పంచాయతీ రాజ్ శాఖ, ఎన్ఆర్జిఎస్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా జల్ జీవన్ మిషన్, ఎన్ఆర్జిఎస్, డిఎంఎఫ్టి శాఖల ద్వారా ఇప్పటికే మంజూరైన నిధులు, మంజూరుకాబోతున్న నిధులపై ఆరా తీశారు. జరుగుతున్న అభివృద్ధి, గుర్తించాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో దాదాపు నియోజకవర్గంలో రూ. 20 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు కేటాయించగా.., రూ. 800 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమైన సంగతి తెలిసిందే! ఈ సమావేశంలో ఐదు మండలాల ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవుల్లో పిల్లలు జాగ్రత్తగా ఉండేలా తల్లిదండ్రులు ఒక కంట కనిపెట్టండి

### యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు



యాడికి జనవరి 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: సంక్రాంతి సెలవుల సందర్భంగా పిల్లలకు బడికి సెలవులు వదిలిన విషయం విధితమే! ఈ సెలవులు ఇంటిల్లిపాది ఆనందంగా గడుపుకునేలా ఉండాలని యాడికి మే హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే రంగురంగుల ముగ్గులు , గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, ఇలాంటి వాటితో మండల ప్రజలు సంతోషంగా సంబరంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. వీటితోపాటు పిల్లలకు సూచనలు ఇస్తూ పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరవేస్తున్నప్పుడు జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులు లేదా పెద్దవాళ్ల సమక్షంలోనే గాలిపటాలు ఎగురవేయాలని, గాలిపటాలు ఎగురవేయడానికి చైనా మాంజా వాడకూడదని తెలిపారు. అలాగే కరెంట్ వైర్ల వద్ద గాలిపటాలు ఎగురవేరుసేనప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మొత్తానికి ఈ పండుగ ప్రజలందరికీ ఆనందాల పంచాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు..

## నంద్యాలకు రైల్వే పిట్ లైన్ కోసం ప్రత్యేక కృషి

### రైల్వే పిట్ లైన వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాలకు రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్) కోసం ప్రత్యేక కృషి చేస్తున్నానని, ఇప్పటికే ఈ విషయం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తెచ్చానని, వీటిపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని రైల్వేశాఖ ఉన్నతాధికారులను కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆదేశించినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు. రైల్వే పిట్ లైన్ వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని, రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్ )అనేది ఒక నియమించబడిన ట్రాక్, తరచుగా పట్టాల క్రింద ఒక తనిఖీ గొయ్యి ఉంటుంది, ఇది ప్రయాణీకుల కోచ్‌లు లేదా లోకోమోటివ్‌ల యొక్క సాధారణ శుభ్రపరచడం, తనిఖీ, పరీక్ష చిన్న నిర్వహణ కోసం ఉపయోగించబడుతుంది, దీని వలన సిబ్బంది రైలు కింద వైపులా సులభంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది, కడగడం, బోగీలను తనిఖీ చేయడం, తదుపరి ప్రయాణానికి ముందు భద్రతను నిర్ధారించడం వంటి పనులు చేస్తారు. కోచింగ్ డిపోలలో మొత్తం రేక్‌లకు సమర్థవంతంగా సేవ చేయడానికి, టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి కీలకమైనవి. నంద్యాలలో ఈ పిట్ లైన్ ఏర్పాటు వల్ల వందల మంది స్థానికులకు కూడా ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి టీ.కే .పరంధామయ్య రెడ్డి మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగారావు పండగ ముసుగులో ప్రయాణికుల దగ్గర నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 10 : పండగ ముసుగు లో ప్రయాణీకుల నుండి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి బస్ ఆపరేటర్లను హెచ్చరించారు. ఈ రోజు స్థానిక జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో బస్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో పరంధామ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి శలవుల కారణంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దానిని అలుసుగా తీసుకొని అధిక చార్జీలు వసూలు చెయ్యడం తగదని పేర్కొన్నారు. ఆర్. టి. సి వారు స్పెషల్ అకేషన్స్ లో ఫిక్స్ చేసిన బస్ రేట్లకు సమాంతరంగా తమ బస్ ఛార్జీలు ఉండేలా చూసుకోవాలని ప్రైవేట్ ఆపరేటర్లను ఆయన కోరారు. బస్ లను కండిషన్ లో ఉంచుకోవాలని ఎమర్జెన్సీడోర్, ఎస్కేప్ హ్యచెస్ ల గురించి ప్రయాణ ప్రారంభ సమయంలోనే బస్ సిబ్బంది చే ప్రయాణికులకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు తగిన అనుభవం కలిగిన వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించుకోవాలని కోరారు. ప్రయాణికులు ఏదైనా ఇబ్బంది తలెత్తినట్లైతే కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ : 9281607001 కు కాల్ చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి.రంగా రావు మరియు బస్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతీక టీ.కే. లక్ష్మణ రావు

### టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి






ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల గౌరవం,హక్కులు,సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన సీనియర్ పాత్రికేయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టీ.కే. లక్ష్మణ రావు సంస్మరణ సభను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -- హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ లు మాట్లాడుతూ, లక్ష్మణ రావు మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పోరాట పటిమ టిడబ్ల్యూజేఎఫ్‌కు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఉదయం, వార్త, సాక్షి వంటి ప్రధాన పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడిగా లక్ష్మణ రావు చిన్న--పెద్ద తేడా లేకుండా అందరితో స్నేహంగా మెలిగేవారని వక్తలు గుర్తు చేశారు. తెలుగు భాషపై అపారమైన పట్టు, వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో వ్యవహరించే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతలని కొనియాడారు. జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు. ఈ సంతాపసభలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటెల కుమార్,టీబీజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య, నగర కార్యవర్గ సభ్యుడు చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని టీ.కే. లక్ష్మణ రావుకు ఘనంగా నివాళులర్పించారు.

## మార్చురీ గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష దేవి





నేటి శుభోదయం దేవిపట్నం జనవరి 10: వైద్య సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వం రాజీ లేకుండా ముందుకు సాగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. చింతూరు ప్రాంతీయ ఆసుపత్రిలో మార్చురీ గదిని ఆమె శుక్రవారం మండలపార్టీ అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ సౌజన్యంలో ప్రారంభించారు. ఇటీవల కాలంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలోని వైద్య సేవలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూస్తుందన్నారు. ఎక్కడ అసౌకర్యం ఉన్నా త్వరిత గతిన పరిష్కారం చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య సేవల్లో అసౌకర్యం మంచిది కాదన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మంచిగా వైద్యం చేయాలని ఇక్కడ సేవలపై ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెన్ కోటి రెడ్డి కి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట సొసైటీ చైర్మన్ సరియం చిట్టిబాబు, ఘావీజ డైరెక్టర్లు సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జి నర్సింహారావు. పి.రామారావు, యూనిట్ ఇంచార్జి శీలం తమ్మయ్య, అరుకు పార్లమెంట్ ఎస్టీ విభాగం అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి. కట్ట శంకర్, వాసా శ్రీరామూర్తి రెడ్డి. +. సురేష్ కుమార్, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, మండలపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్, భాస్కర రావు, శ్రీను, మంగేశ్వరరావు, మంగవేణి జనసేన ప్రతినిధి రవి పలు శాఖల అధికారులు, అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు




బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 10 : మంచితనానికి మారుపేరుగా, నిరాడంభారానికి నిలువెత్తు నిదర్శనంగా, రేపల్లె నియోజకవర్గ ప్రజల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకొని , రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా హ్యాట్రిక్ విజయం అందుకొని రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక పదవిని చేపడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏకలవ్య శిష్యుడు గా నిలిచి, స్నేహానికి ప్రాణమిచ్చే మంచి మిత్రుడు మా అన్న అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు...

## రేపల్లెలో జరిగిన ఆత్మీయ సోదరులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి జన్మదిన వేడుకలలో




బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 10 : రేపల్లెలో జరిగిన ఆత్మీయ సోదరులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి జన్మదిన వేడుకలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు కలిసి పాల్గొని మంత్రి అనగాని సత్యప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ , రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బాపట్ల ప్రముఖ వ్యాపారవేత్త గుండ్రెడ్డి శివ



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 10: మంచితనానికి మారుపేరుగా, నిరాడంభారానికి నిలువెత్తు నిదర్శనంగా,రేపల్లె నియోజకవర్గ ప్రజల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకొని ,రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా హ్యాట్రిక్ విజయం అందుకొని రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక పదవిని చేపడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏకలవ్య శిష్యుడు గా నిలిచి, స్నేహానికి ప్రాణమిచ్చే మంచి స్నేహితుడు మా అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు... మీ గుండ్రెడ్డి శివ... ప్రముఖ వ్యాపార వేత్త బాపట్ల

## బేత మల్ల బొందమ్మ , తాళ్ల సావిత్రమ్మ పార్థివదేహాలకు నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి యువసేన




తిరుమలాయపాలెం జనవరి 10 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ వాసులు బేతమళ్ళ బొందమ్మా, తాళ్ల సావిత్రమ్మ అకాల మరణానికి చింతిస్తూ, వారి పార్దివా దేహాలకు నివాళులు అర్పించిన, రామసహాయం నరేష్ రెడ్డి యువసేన, గ్రామ సర్పంచ్ సంగబత్తులబిస్వాతి సుమన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వర్డ్ మెంబర్ గంధసిరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ లు, బత్తుల వెంకటనారాయణ, భూక్యా వీరన్న, దోమల్ల లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు గుంజ యలమంద,గండమళ్ళ సుందర్ రావు,గంధసిరి సతీష్, గంధసిరి శ్రీకాంత్,మోటమరి లింగయ్య,మెట్టు మధు, కామల్ల రామన్న, మెట్టు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంబరంగా కంబాల సంక్రాతి సంబరాలు

### గోకవరం సీఎండీ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు..

### సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన కంబాల శ్రీనివాసరావు, దంపతులు..

### రాష్ట్ర ప్రజలకు కంబాల సంక్రాతి శుభాకాంక్షలు







నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్లో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాంప్రదాయ పంచెకట్టుతో సతీసామెతంగా కంబాల శ్రీనివాసరావు సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి మంటలు, గంగిరెద్దులకు సారేను సమర్పించడం, హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, చిన్నారులకు భోగి పళ్ళు, ధన్యగారాలు, గడ్డివాములు, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, ముగ్గులు, కబడ్డీ, పోటీలు, గాలిపటాలు, బొమ్మల కొలువులు, ఆటల పోటీలు, సంక్రాంతి నృత్యాలతో సంబరాలు కనుల పండుగా జరిగాయి. సీఎండీ ప్రాంగణాన్ని చక్కటి పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు తీర్చిదిద్దారు. గోకవరంతో, పాటు రంపచోడవరం, రాజానగరం చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడానికి తరలివచ్చారు. పలు పాఠశాల విద్యార్థులు చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, నృత్య, డాన్సులు అందరిని అక్కటుకున్నాయి. భరతనాట్యం విద్యార్థులకు కంబాల శ్రీనివాసరావు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో వెలుగు నింపాలని, ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. వచ్చే ఏడాది కూడా మరింత ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామన్నారు. మనం జరుపుకునే ప్రతి పండుగకు ఒక విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలను, ప్రతి ఒక్కరు పాటిస్తూ గౌరవించాలన్నారు. తెలుగు సంప్రదాయానికి ప్రతిక సంక్రాంతి పండుగ అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. మొదటి విజేతక ఫుల్లీ ఆటోమేటెడ్ వాషింగ్ మెషిన్, రెండోవ విజేతకు గ్రైండర్, మూడవ విజేతకు మిక్సర్ అందజేశారు. అలాగే పది మందికి కన్సల్టేషన్ ప్రైస్ కింద ఒక్కొక్కరికి మిక్సిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, శ్రేయాభిలాషులు, అభిమానులు, ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేకు ఆక్వా రైతులు సహకరించాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ



నందివాడ, జనవరి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రీసర్వేకు ఆక్వా రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నందివాడ మండలం అనమనపూడి గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యంతో కలిసి ఆక్వా భూముల రీసర్వే సమస్యలపై అనమనపూడి, దండిగనపూడి, గండేపూడి గ్రామాల రైతులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందివాడ మండల పరిధిలో ఆక్వా సాగు అధికమని, వ్యక్తిగతంగా కాకుండా ఒకే చెరువు కింద అనేక మంది రైతులకు చెందిన భూములు సాగులో ఉన్నాయన్నారు. వాటికి రీసర్వే చేసే క్రమంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి సరిహద్దులు, అదేవిధంగా సబ్ డివిజన్ చేసే క్రమంలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఉమ్మడి భూముల విషయంలో సరిహద్దులు, అదేవిధంగా భూవిస్తీర్ణం సరిపోలిన వాటికి సబ్ డివిజన్ చేసి ఎల్ పీ ఎం (ల్యాండ్ పార్సెల్ మ్యాప్) సంఖ్య కేటాయింపు జరుగుతుందన్నారు. అలా కాకుండా ఉమ్మడి భూములకు జాయింట్ ఎల్ పి ఎం కేటాయిస్తే భవిష్యత్తులో ఆయా భూముల రైతులకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఈ విషయంలో సమస్యను పరిష్కరించడానికి రైతులు సహకరించాలని కోరారు. ఉమ్మడి భూముల విస్తీర్ణం హెచ్చుతగ్గుల విషయంలో రైతులు ఏకాభిప్రాయంతో ముందుకు వస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం ఆయా గ్రామాల మహిళలు కలెక్టర్ ను కలిసి గుడివాడ నుంచి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ, ప్రస్తుతం కేవలం విద్యార్థుల కోసం మాత్రమే ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు వస్తున్నాయని, గ్రామంలోని ప్రజల కోసం అదనంగా బస్సులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరాగా, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వారికి భరోసా ఇచ్చారు. నందివాడ మండల తహసిల్దారు గురునాథ్ మూర్తి, గ్రామ సర్పంచి అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, మండల, గ్రామ సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆకుల మైలారం గ్రామానికి ఎంపీ నిధుల తో రోడ్లు

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో ఆకులమైలారం గ్రామానికి విముక్తి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఆకల మైలార గ్రామంలో ఎంపీ.కొండ విశ్వేశ్వర్ రెడ్డి (ఎంపీ నిధులతో) సహకారంతో ఈరోజు మన ఆకుల మైలారం గ్రామంలో సిసి రోడ్లు వేయటం. అర్చన కృష్ణ కుమార్ ఇంటి నుండి కొండోజు జగన్ చారి ఇంటి గల్లి వరకు రోడ్డు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నరేష్ , ఉప సర్పంచ్ సురేష్ సీనియర్ నాయకులు అర్చన వెంకయ్య , పాండు, జితేందర్ రెడ్డి, నారన్ రెడ్డి, రెడ్డికాళిదాస్, కృష్ణ కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్, రాధిక, రాజు, శ్రీశైలం శ్రీకాంత్ రితికేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయం-సంస్కృతికి ప్రతీకగా ఆదర్శ పాఠశాల సంక్రాంతి వేడుకలు

### విద్యార్థుల ముగ్గులతో పండుగ కళ వెలుగులు
### ముగ్గులు, హరిదాసులతో మురిసిన ఆదర్శ పాఠశాల ప్రాంగణం
### సీనియర్స్ టీమ్‌లో దీక్షిత--బిందు టీమ్‌కు ఫస్ట్ ప్రైజ్
### జూనియర్స్, పేరెంట్స్ విభాగాల్లో ఉత్సాహభరిత పోటీలు
### చిన్నారుల నృత్యాలు, యువతుల ముగ్గులతో పండుగ వాతావరణం



కేశంపేట: నేటి శుభోదయ ప్రతినిధి: సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు మన భారతదేశమని, ముఖ్యంగా తెలుగు వారి సంక్రాంతి పండుగను చిన్నారులు, యువతులు, మహిళలు, పెద్దలు కలిసి ఆనందంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం కేశంపేట మండల కేంద్రంలోని



ఆదర్శ పాఠశాలలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భోగిమంటలు, పాలు పొంగించే పొంగల్ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. విద్యార్థులు



వేసిన రంగవల్లికలు, హరిదాసుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముగ్గుల పోటీల్లో సీనియర్స్ విభాగంలో పదవ తరగతి విద్యార్థినులు దీక్ష--సింధు టీమ్‌కు మొదటి బహుమతి, పల్లవి--దీపికలకు రెండవ బహుమతి లభించింది. జూనియర్స్ విభాగంలో ప్రణితకు మొదటి బహుమతి, నవ్య శ్రీకు రెండోవ బహుమతి దక్కాయి. పేరెంట్స్ విభాగంలో బి.వాణికి మొదటి బహుమతి, రజితకు రెండోవ బహుమతి,అనూష--కావ్య టీమ్‌కు మూడోవ బహుమతి లభించాయి. చిన్నారుల నృత్యాలు, గాలిపటాలు, గోరింటాకు పోటీలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. అనంతరం విజేతలకు సర్పంచ్‌తో కలిసి ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వెంకటేష్ , శ్రీశైలం, కృష్ణ, శ్రీధర్,నర్మాద , అన్నపూర్ణ, లక్ష్మీ ప్రసన్న , నిర్మల, స్వాతి, సాయి రూప,మాణెమ్మ,అతీయ సుల్తానా, కె మౌనిక, శాలిని,జె మౌనిక బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి....

### సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి
### ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం
### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




మంథని / రామగుండం జనవరి-10, నేటి శుభోదయ: రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,చోరీలు మరియు ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక



ప్రకటనలో సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు.అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షించే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు.రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# కోటి గ్రామంలో జల మిషన్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ 'నా సేన కోసం. నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్, శ్రీమతి వెంకటలక్ష్మిలు...



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోటి గ్రామంలో గ్రామస్తులకు స్వచ్ఛమైన మినరల్ త్రాగునీటిని అందించేందుకు గ్రామంలో నూతనంగా నిర్మించిన జల మిషన్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల



బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి లు ప్రారంభించారు. ఎమ్మెల్యే 'బత్తుల' దంపతులు స్విచ్ ఆన్ చేసి గ్రామస్తులకు నీటిని అందించారు. ముందుగా జనసేన పార్టీ నా సేన



కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మొదటి బిందె పట్టారు. అనంతరం వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులకు అంకితం చేశారు. వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్రం నూతన సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక..

### పిడిఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినపల్లి మస్తాన్

తిరుమలాయపాలెం జనవరి 10 ( నేటి శుభోదయ): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని లిపి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పిమహేష్ పోడపంగి నాగరాజ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వారు తెలిపారు

**నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినపల్లి మస్తాన్:.**



ఈ మహాసభ విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించింది. తీర్మానాలు నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలి. వికసిత భారత్ శిక్ష అధిష్టాన యాక్ట్ రద్దు చేయాలని. డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ను విడుదల చేయాలి. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. ప్రైవేట్,విదేశీ విశ్వవిద్యాలయాలను రద్దు చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి. అమెరికా సామ్రాజ్యవాదం వెనిజులా దేశం పై చేస్తున్న దాడులను అరికట్టాలి. శ్రీ చైతన్య నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలి.. ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి.. గురుకులాల కు సొంత భవనాలను ఏర్పాటు చేయాలి.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాణాఖ రాష్ట్ర గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ .విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి కేయుకు అనుబంధమైన బిపిడి కళాశాలకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి విద్యార్థులకు ప్రాణాలు తీస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేసే యజమాన్యం కేసులు నమోదు చేయాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటాలు నిర్మిస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చిన దాని ప్రకారం ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇవ్వాలన్నారు. విద్యా ప్రైవేటీకరణ రోజురోజుకు పెరిగిపోతుందని పేదవాళ్లకు విద్య, ఉపాధి, వైద్య అవకాశాలు మరింత దూరం అవుతున్నాయి అన్నారు. దీంతో సమాజంలో సామాజిక, సంస్కృతిక,ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయి అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అదేవిధంగా విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. శ్రీ చైతన్య నారాయణకార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేసేంతవరకు పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజల్లో సుస్థిరత్వాన్ని పదిలపరచుకునే అంశం ప్రతి గ్రామీణ వైద్యునిపై ఉంది

### గ్రామీణ వైద్యులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు
### తెలుగుదేశం పార్టీ పొలిటిబ్యూరో సభ్యుడు, ఏ. పి. ఆర్. జే. ఏ. సి. గౌరవ అధ్యక్షులు తొండెపు దశరద జనార్దన్



గుంటూరు, జనవరి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రజల్లో ఉన్న సుస్థిర స్థానాన్ని పదిలపరచుకునే అంశం ప్రతి గ్రామీణ వైద్యునిపై ఉందని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ, పొలిట్ బ్యూరో సభ్యులు, ఏపీ ఆర్ జేఏసీ గౌరవ అధ్యక్షులు తొండెపు దశరథ జనార్ధన్ అన్నారు. శనివారం గుంటూరు ఆదిత్య మెడికేర్ హాస్పిటల్



ప్రాంగణంలో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ఆర్ఎంపీ గ్రామీణ వైద్యుల పాత్ర పేరున సమావేశం జరిగింది. విశిష్ట అతిథిగా విచ్చేసిన దశరథ జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల్లో నాలుక మీద నానుతూ ఉండే ఆర్ఎంపి వైద్యుడు పీఎంపీ వైద్యుడి కోరిక అయిన చట్టబద్ధత అంశం ఆశాజనకంగా ఉందన్నారు. సంఘ నాయకుల పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన గ్రామీణ వైద్యులు వారి ప్రాథమిక సేవలు కూడా అంకుట దీక్షతో చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రధావిమానం పొందుతోందన్నారు. రానున్న రోజులు ఆర్ఎంపీపీ ఎంపీ వైద్యుల చట్టబద్ధత అంశం ఆశాజనకం అన్నారు ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ఆర్ఎంపీ గ్రామీణ వైద్యుల పాత్ర పేరున జరిగిన ఈ సమావేశానికి ప్రముఖ యువరాలజిస్టు గ్రామీణ వైద్యుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి వ్యవహరించారు. ఏపీఆర్జేఏసీ రాజకీయ సలహాదారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి లంక దాసరి ప్రసాదరావు, ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ డైరెక్టర్ లైన డాక్టర్ పాకనాటి కృష్ణ స్రవంత్, డాక్టర్ చదలవాడ అమూల్య, నరసరావుపేట ఎమ్మెల్యే చెదలవాడ అరవింద్ బాబు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మర్రి రాజశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బోర్ల రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధి చైర్మన్ డేగల ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు, మూడు ఫెడరేషన్ల నాయకులైన రాజా సిద్ధార్థ, జి ఎస్ ప్రసాద్, కంబాల బాబురావు, యమర్తి నాగేశ్వరరావు, కరెళ్ల గణపతి రావు, సి ఎస్ కుమార్, వి బి టి రాజు, ఎం ఎన్ రాజు, తదితరులు సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉభయ గుంటూరు జిల్లాలోని పలు సంఘాల నాయకులు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి



పులిచెర్ల, జనవరి 10,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వైసిపి మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి కోరారు. కల్లూరులో శనివారం వైసీపీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి మాట్లాడుతూ మండలంలో చెరువులు నిండడంతో రైతులు ముమ్మరంగా వరి సాగు చేపట్టారని, వరి సాగుకు అవసరమైన యూరియా సకాలంలో అందుబాటులో లేకపోవడంతో, రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# గోకవరం మండలం లో పలువురు వైసీపీ నాయకులు ను పరామర్శించిన తోట శ్రీరాంజీ



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో గుండె శస్రా చికిత్స చేయించుకున్న అడబాల అబ్బు గారిని,కాలుకి శాస్త్ర చికిత్స చేయించుకున్న నక్కా శ్రీకాంత్ ని, కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మాదిరెడ్డి విష్ణు మూర్తి తల్లి సత్యవతి మృతి చెందడంతో వారిని,వారి కుటుంబాన్ని ,గోకవరం గ్రామంలో ఇటీవల రోడ్ ప్రమాదం లో గాయపడిన గంగ్రేడ్డి నాని ని,రాజమండ్రి డెల్టా ఆసుపత్రి లో గుండెకు స్తంట్లు



వేయించుకున్న గోకవరం మండల వైఎస్ ఎంపీపీ మడికి మైనరబాబులను పరామర్శించి వారి యోగక్షేమాలు ను అడిగి తెలుసుకున్నా ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ , వారితో పాటు గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు పాటి రాంబాబు, రాష్ట్ర వైస్సార్ సీపీ



రైతు విభాగం సెక్రటరీ దాసరి చినబాబు, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ వరుపుల సూరిబాబు, గోకవరం టౌన్ కన్వీనర్ బడితబోయిన చిన్న, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి అప్పలరాజు( తాతీలు ) దంగేటి వెంకట రత్నం,నున్నం రాంబాబు, బి.సత్తిబాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎథిక్ అకాడమీలో గ్రామీణ శోభతో సంక్రాంతి వేడుకలు




మంచిర్యాల జనవరి 10, నేటి శుభోదయ బ్యూరో: మంచిర్యాల జిల్లా జన్మభూమి నగర్‌లోని ఎథిక్ అకాడమీ పాఠశాలలో శనివారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించాము. విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత సజీవంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ యొక్క నిజమైన గ్రామీణ ఆత్మను పిల్లలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రాంగణంలో గ్రామీణ వాతావరణాన్ని సృష్టించాము. బొమ్మల కొలువు, పంట సామగ్రి, మట్టి పాత్రలు, సంప్రదాయ అలంకరణలు వంటి పండుగకు సంబంధించిన అన్ని వస్తువులను ఏర్పాటు చేశాము. మూడు రోజుల పాటు భోగి, సంక్రాంతి, కనుమ (పొంగల్) పండుగల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించాము. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకున్నారు. ఈ విధమైన వేడుకల ద్వారా పిల్లల్లో మన భారతీయ సంప్రదాయాల పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించడమే మా లక్ష్యమని ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి తెలిపారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, జనవరి 10,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# నూతన సబ్ స్టేషన్ భవన నిర్మాణ భూమి పూజ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ: డొంకేశ్వర్ మండలం నికాల్పూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డికి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి గ్రామ సమస్యలు చెప్పడం జరిగింది.కొమట్పల్లి నుండి నికాల్పూర్ రోడ్డులో బ్రిడ్జి మంజూరు చేయాలని కోరగా మంజూరు అయింది అని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే డబుల్ రోడ్డు కూడా అతి త్వరలో మంజూరు చేయిస్తాను అని 2కోట్ల 53లక్షల రూపాయల సబ్ స్టేషన్



మంజూరులో గ్రామ అభివృద్ధి పలుమార్లు తనను కలిసి విన్నవించారు అని మంజూరు చేసిన మంత్రి భట్టివిక్రమార్కకు,అధికారులకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు అని అన్నారు.అలాగే ప్రభుత్వం ద్వారా నిధులు పొందడం హక్కు అని నిధులు ఇవ్వని పక్షంలో పోరాటం తప్పదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆవేదన బాధను ఆలకించిన

### బాపట్ల రూరల్ ఏ.డి శ్రీనివాసరావు



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 10 : బాపట్ల విలియంబూత్ కాలేజీ దగ్గర ఉన్న కరెంట్ ఆఫీస్ ప్రహరీ గోడ పక్కన నివసిస్తున్న 30 కుటుంబాల ఎన్నో రోజుల నుంచి కరెంట్ ఆఫీస్ లో పెద్ద పెద్ద చెట్లు మొక్కలు దట్టంగా పెరగడంతో విష సర్పాలు కరెంట్ ఆఫీస్ గోడలపై నుంచి ప్రక్కనే నివసిస్తున్న ఇళ్లల్లోకి వస్తూ ఉండేవి ఎన్నోసార్లు అధికారులకు కంప్లైంట్ చేయగా ఎవరు దీని గురించి పట్టించుకోవడంతో బాపట్ల మున్సిపల్ కమిషనర్ గారితో కూడా చెప్పడం జరిగింది ఏ అధికారి విషయంపై స్పందించలేదు ఈరోజు ఎలక్ట్రిషన్ ఇజు ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ ాాణశ్రీనివాసరావు స్పందించి వెంటనే ఎత్తుగా పెరిగిన మొక్కలన్నీ తొలగించి శుభ్రం చేయడంతో ఎన్నో రోజులు భయభ్రాంతులతో నివసిస్తున్న ప్రజలు చాలా ఆనందంగా కృతజ్ఞతలు ఏ .డి గారికి తెలియజేశారు.

## రోడ్డు భద్రతలో ప్రజాప్రతినిధుల పాత్ర పై పోలీసుల సూచన

### యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 10:: యాచారం మండల పరిధిలోని ప్రజాప్రతినిధుల సమావేశంలో పోలీసుల సూచన సందర్భంగా సిఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 13వ తారీకు నుంచి 24 తారీకు వరకు రోడ్డు భద్రత విషయంలో వారోత్సవాలు జరుగుతున్నాయి "ఏ రైవ్ ఏ లైమ కార్యక్రమం ఉంటుంది. కనుక రోడ్డు భద్రత గురించి ప్రజాప్రతినిధులుగా నీ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులుగా మీరు నిర్వర్తిస్తున్న పదవులను గ్రామంలో ఉన్నటువంటి యువతకు ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. యువతను మత్తు పదార్థాల వైపుకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత గ్రామ



సర్పంచులు గా మీ మీద ఉంది అని ఆయన కొనియాడారు. యువత డ్రగ్స్ అని గంజాయిని మిగతా అనేక విధాల మారకద్రవ్యాల మత్తుపదార్థాల మాయలో పడకుండా వారిని కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మీపై ఎంతో ఉంటుందని అన్నారు. అదేవిధంగా మీ మీ గ్రామాలను భద్రత విషయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు దొంగతనాలను దోపిడీల పట్ల జాగ్రత్తగా ఉండాలని మీ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజానీకానికి తగు జాగ్రత్తలు మీరు చెప్పగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు, ఎస్సై సత్యనారాయణ. ఎస్సై ప్రియాంక, ఏఎస్ఐలు పోలీస్ స్టేషన్ సిబ్బంది యాచారం మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ చెరువు తండాలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

### మంచాల పోలీస్ స్టేషన్ సిఐ ఏ మధు.

### గ్రామ సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మ ణ్ నాయక్.

### యువకులు క్రీడల్లో బాగా రాణించాలి చెడువాసనాలకు దూరంగా ఉండాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 10: మంచాల మండలం సంక్రాంతి పం డగ సంబరాల్లో భాగంగా పటేల్ చె రువు తండాలో సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్ ఆధ్వ ర్యంలో క్రికెట్ టోర్నమెంట్ క్రీడోత్స వాలు నిర్వహిస్తున్నారు క్రీడోత్సాల కు ముఖ్యఅతిథిగా మంచాల పోలీ స్ స్టేషన్ సిఐ మధు హాజరై క్రీడోత్సాలు ప్రారంభించారు సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ యువకులు ఆటలు ఆడటం వల్ల యువకులుఉల్లాసంగా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు యువకులు క్రీడల్లో బాగా ఆరితే రి ముందుకు వెళ్లాలి పటేల్ చెరువు తండాకు మంచి పేరు తేవాలి అన్నారు చెడువాసనాలకు దూరంగాఉండి క్రీడల్లో బాగా రాణించాలి అనిఅన్నారు ఈ కార్యక్రమంలో పటేల్ చెరువు తండా ఉపసర్పంచ్ మెగావత్ రమే ష్ నాయక్ వార్డు సభ్యులు మెగావ త్ రజిత అర్జున నాయక్ సరిత రమేష్ నాయక్ సంతోష్ నాయక్ గణేష్ నాయక్ లలితా నాయక్ కృష్ణ వేణి లచ్చునాయక్ ఉదావత్ రాజునాయక్ పటేల్ చెరువు తండా పెద్దలు యువకులు తదితరులు పాల్గొ న్నారు.

## బాపట్ల పట్టణంలోనీ 23వార్డ్ ఆనంద్ నగర్ లో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 10 : ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ పిల్లలను క్రమ శిక్షణ లో ఉంచాలని అన్నారు తల్లిదండ్రులను బట్టే పిల్లలు ఉంటారని పిల్లలను వారిని ఏం చేస్తున్నారో గమనించాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు అపరిచితుల నుండి ఫోన్ కాల్స్ వస్తే మీ వ్యక్తిగత సమాచారం ఎదుటి వారికీ తెలియపచారాదని అన్నారు. మ్యాట్రిమోని లాంటి వెబ్సైట్స్ ను నమ్మవద్దని అన్నారు. ఇంటిలో విలువైన బంగారం ఉంటే బ్యాంక్ లో భద్రపరచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద నగర్ గ్రామ పెద్దలు మహిళలు యూత్ పాల్గొన్నారు

## టీమ్‌రీస్ కాలేజీలో మహా ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్రపై పోటీల విజేతలకు బహుమతులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ: ఆలూర్ టీమ్‌రీస్ కాలేజీలో మహా ప్రవక్త మహమ్మద్(స.అ.స)జీవితం,సందేశాలు,ఆదర్శాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ నాయకులు శేఖ్ హుస్సేన్ మాట్లాడుతూ..ప్రవక్త మహమ్మద్(స.అ.స)జీవితం మానవాళికి శాంతి,న్యాయం,సహనం,సత్యనిష్ఠలకు మార్గదర్శకమని తెలిపారు. యువత ఆయన బోధనలను ఆచరణలో పెట్టుకొని సమాజంలో సౌహార్దం,నైతిక విలువలను పెంపొందించాలన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో జ్ఞానం,ఆలోచనాశక్తి పెంపొందించడంతో పాటు మతాల మధ్య పరస్పర గౌరవాన్ని బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యోగేష్,అధ్యాపకులు,విద్యార్థులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాచకొండ రమేష్ జన్మదినవేడుకల్లో

### ఇబ్రహీంపట్నంనియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీనాయకుడు వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్

### మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీమ్ షరీఫ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 10: ఇబ్రహీంపట్నం సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రజక సంఘం ముద్దుబిడ్డ రాచకొండ రమేష్ జన్మదినం సందర్భంగా తన నివాసానికి వెళ్లి రాచకొండ రమేష్ ను శాలువాతో ఘనంగాస న్మానించి తిరుపతి లడ్డు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు (వైయస్సార్) మాధగోని జంగయ్య గౌడ్ మునుగోడు,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు, ఎండి రహీంషరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచకొండ రమేష్ (రజక) రాజకీయంగా బాగాఎదిగి ప్రజా ప్రతినిధి కావాలని అన్నారు రాబోయే జన్మదిన వేడుకలు ప్రజాప్రతినిధి హోదాలో జరుపు కోలవాలని కోరుకున్నారు.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై జగన్ రెడ్డి విషపూరిత రాజకీయం...

### చంద్రబాబు, లోకేష్ ల కృషితోనే పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారు...

### కంపెనీలపై జగన్ విషప్రచారం...

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...



అమరావతి జనవరి 10 నేటి శుభోదయ: రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడుల ప్రవాహాన్ని చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని అందుకే రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడిదారులపై విషం కక్కుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన దేశంలోనే అత్యుత్తమ 25 ప్రగతిశీల పాలసీలతో ఆంధ్రప్రదేశ్ నేడు పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు . బ్యాంక్ ఆఫ్ బరోడా సీ ఎం ఈ ఐ విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ సింహభాగం దక్కించుకొని నెంబర్ వన్ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలవడం ఈ పాలన విజయానికి నిదర్శనం. ఉత్తరాంధ్ర ఐటి, ఏఐ టెక్నాలజీ హబ్గా, రాయలసీమ సోలార్, రెన్యూవబుల్, డ్రోన్ ఎనర్జీ కేంద్రంగా, కోస్తాంధ్ర ఆక్వా, పెట్రోకెమికల్, క్వాంటం రంగాల కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుంటే.. ఈ ప్రగతిని అడ్డుకునేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడు. గత వైసీపీ విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిన అశోక్ లేలాండ్, రెన్యూ విక్రమ్ వంటి ప్రధాన పరిశ్రమలు నేడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో తిరిగి వచ్చి ఉత్పత్తి ప్రారంభించాయని ఆయన తెలిపారు. ఒకప్పుడు "దేశంలో ఎక్కడైనా పెట్టుబడులు పెడతాం గాని ఏపీలో కాదు" అన్న పారిశ్రామికవేత్తలే, నేడు ఏపీలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చూసి రాష్ట్రానికి క్యూ కడుతున్నారని ఆయన తెలిపారు ఎక్కడా ప్రభుత్వ వేధింపులు లేవు, అనుమతుల ఆలస్యం లేదని. అతి తక్కువ సమయంలో అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం ఉందని పారిశ్రామికవేత్తలే హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు ఇదే నేడు ఏపీలో అమలవుతున్న నిజమైన గవర్నెన్స్, దీన్ని చెరిపేందుకు తాడేపల్లి ప్యాలెస్ విశ్వప్రయత్నాలు చేస్తుందని ఆయన విమర్శించారు... కంపెనీలపై జగన్ అవాస్తవాలు - నిజాలు రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉద్యోగాలు కల్పించడం జగన్ కు ఇష్టం లేదని. అందుకే రాష్ట్రానికి వస్తున్న కంపెనీలను అడ్డుకునేందుకు అవాస్తవాలు విష ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు వేలాది ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చే రహేజా. కపిల్ గ్రూప్. సత్యా ఏఎన్ ఎస్ఆర్ వంటి సంస్థలపై దుష్ట చారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉద్యోగులు కల్పించే కంపెనీలకు భూములు ఇవ్వడం రాయితీలు కల్పించడం తప్పు కాదని హైకోర్టు స్పష్టంగా చెప్పినా జగన్ తన తీరు మార్చుకోవడం లేదన్నారు పెట్టుబడులు పెట్టేందుకు ఏ కంపెనీ ముందుకు వచ్చిన "ఇవి రియల్ ఎస్టేట్ కంపెనీలు" అంటూ బురద జల్లడం జగన్ కు అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. వాస్తవాలు ఇవీ ... రహేజా గ్రూప్ విశాఖలో 2.712 కోట్లతో ఐటీ పార్కు నిర్మాణం. పదివేల ఉద్యోగాలు కల్పన. ఏఎన్ఎస్ఆర్ 1000 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ నిర్మాణం. పదివేల ఉద్యోగుల కల్పన. కపిల్ గ్రూప్ 1250 కోట్లతో దేశంలోనే అత్యుత్తమ వరల్డ్ క్లాస్ ట్రేడ్ సెంటర్ నిర్మాణం. 15 వేల ఉద్యోగాలు కల్పన. సత్యా గ్రూప్ -1.500 కోట్లతో వాంటేజ్ వైజాగ్ క్యాంపస్. 25వేల ఉద్యోగాలు కల్పన. (హైదరాబాదు లోని మైండ్ స్పేస్ ఐటి పార్కు నిర్మాణం ) ఉత్తరాంధ్రకు భవిష్యత్తులో పెద్ద టెక్ అండ్ బిజినెస్ హబ్ గా మార్చే ఈ సంస్థలకు తక్కువ రేట్లకే భూమి కేటాయిస్తే తప్పేంటి అని ఆయన ప్రశ్నించారు. గతంలో టిసిఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటి దిగ్గ జాలకు ఎకరా 99 పైసలు చొప్పున భూములు కేటాయించినప్పుడు దుష్టచారం చేసి చివరకు కోర్టులో ముట్టికాయలు తిన్నది ఎవరు? పెట్టుబడులను ఆకర్షించేందుకు తక్కువ ధరకే భూములు కేటాయించడం తప్పు కాదని. ఇది వ్యాపార లాభం కోసం కాదని. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే సద్దుదేశంతో తీసుకున్న విధానమని హైకోర్టు స్పష్టంగా చేసినా జగన్ తన తీరు మార్చుకోవటం లేదని ఆయన విమర్శించారు. నీ తండ్రి పై సినిమాలు తీసిన డైరెక్టర్లకు ఉచితంగా భూములు ఇచ్చిన నువ్వు. నువ్వే సీఎం అవ్వాలని పూజలు చేసిన వారికి విలువైన భూములు కేటాయించిన నువ్వు. నేడు యువతకు వేల ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు భూ కేటాయింపుల పై నీతులు చెప్పటం విడ్డూరం కాదా? అని ఆయన విమర్శించారు వీటికి సమాధానం చెప్పు జగన్‌లి 2019- 2024 మధ్యకాలంలో రాష్ట్రంలో కేవలం 18 కంపెనీలే గ్రౌండ్ అయ్యాయి, వాటి ద్వారా వచ్చిన ఉద్యోగాలు కేవలం 9 వేలే అని ఆర్టిఐ బట్టబయలు చేసిందని ఇది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు 2014 -2019 మధ్య టిడిపి హయాంలో 237 ఎల్ అండ్ ఎం పరిశ్రమలు గ్రౌండ్ అయ్యాయి. వాటి ద్వారా 93,802 ఉద్యోగాలు కల్పించబడ్డాయని. 39. 213 ఎం ఎస్ఎం ఇ గ్రౌ యూనిట్లు గ్రౌండ్ అయ్యాయని. వాటి 4.19. 549 ద్వారా ఉద్యోగులు కల్పన జరిగిందని ఆయన తెలిపారు 2019 జూలై 10న అసెంబ్లీ సాక్షిగా వైసిపి మంత్రి మేకల మేకపాటి గౌతమ్ రెడ్డి చెప్పిన మాటలకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని పాతర్లరమేష్ డిమాండ్ చేశారు

## చెన్నారెడ్డి గూడ గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి చీమల జంగయ్య యాదవ్ సస్పెండ్

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో సస్పెండ్ చేసిన మండల అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి.

### కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకుల ఆధారాలు ఉంటే వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాం.

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 10: మంచాల మండలం చెన్నారెడ్డి గూడ గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచి సిపిఎం పార్టీకి మద్దతు పలికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమికి



కారణమైన చీమల జంగయ్య యాదవ్.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో సస్పెండ్ చేసిన మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి పార్టీ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రం గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఎంతటినాయకుడైన సరే తగిన ఆధారాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ఎన్నిక ల్లో పనిచేయలేదు అని మాటలు చెప్పకుండా ఆధారాలు స్వీకరించి చూ పిస్తే నాయకులపై చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేస్తాం అని అన్నారు నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు చెన్నారెడ్డి గూడా గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల శ్రీశైలం యాదవ్ ప్రధాన కార్య ద ర్శి గ్యార రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన తర్వాత కూడా చీమల జంగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకో వడం సిగ్గుచేటు అన్నారు అనంత రం ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్ర మంలో మంచాల సొసైటీ మాజీ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్ ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎద్మనరేందర్ రెడ్డి చెన్నారెడ్డి గూడ మాజీ సర్పంచ్ ఆం బోతు కిషన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ లాలూనాయక్ పరమేష్ స్వామి చీమల రమేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నుండి ఎన్నవరం హరికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిక..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కి చెందిన ఎన్నవరం హరికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ లో తన అనుచర గణం తో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. కేటీఆర్ ఆయనకి బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. బి ఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం కోసం పార్టీ శ్రేణుల సమన్వయం తో చిత్త శుద్ధి తో పని చేస్తానని ఈ సందర్భంగా హరికుమార్ తెలియ జేశారు.

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కి దివ్యాంగుల హక్కు చట్టం 2016 పుస్తకం అందజేత..

### మేకల అశోక్ కుమార్ ముదిరాజ్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్. ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలు మరియు హక్కులపై చర్చించి దివ్యాంగుల హక్కు చట్టం 2016 పుస్తకాన్ని అందజేసిన తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ నేత. మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ముదిరాజ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి లో ఘనంగా సంక్రాంతి సంబురాలు



ఖమ్మం, నేటి శు భోదయ ::: స్థానిక శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. భోగి మంటలు వేశారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు టి. పద్మ, టి అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నికాల్పూర్‌లో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ భూమి పూజ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ: డొంకేశ్వరం మండలం నికాల్పూర్ గ్రామంలో రూ.2 కోట్లు 53 లక్షల 6 వేల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే (బీజేపీ)రాకేష్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి హాజరై పనులను ప్రారంభించారు. అలాగే నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కటిపల్లి నగేష్ రెడ్డి,తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నికాల్పూర్ సర్పంచ్ అనిత సుమన్,ఉపసర్పంచ్ కొండ నీరజ,విడిసి ప్రతినిధులు,ఆలయ,లిఫ్ట్ కమిటీ సభ్యులు,మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బట్టు సంజీవ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,కాంగ్రెస్ నేత వినయ్ కుమార్ రెడ్డి ఇద్దరూ కలిసి పాల్గొనడం హర్షణీయమని గ్రామ ప్రజలు పేర్కొంటూ,నాయకుల ఐక్యతను అభినందించారు.

## ఘనంగా ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: చందానగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు జవహర్ కాలని వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత శాలువా లతో సునీత ప్రభాకర్ రెడ్డి దంపతులను సత్కరించి ప్రభాకర్ రెడ్డి చే కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం కుమార్,



మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్, యాదగిరి గౌడ్, ఆలీ అహ్మద్ ఖాన్, నడిమింటి కృష్ణ, మల్లెల జయ, మన్నెపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, వీరమళ్ళ వీరేందర్, తిరుపతి, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
ఆదివారం - 11 - జనవరి - 2026

## ఘనంగా కాంగ్రెస్ నేత మన్నేపల్లి సాంబశివరావు జన్మదిన వేడుకలు, నూతనపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే పల్లి సాంబశివరావు జన్మదిన వేడుకలు గురు వారం సాయంత్రం మియాపూర్ బాలాజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత వారిని శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గం ఇంచార్జీ బండి రమేష్, ఎంబిసి చైర్మెన్ జెరిపేటి జైపాల్ లుకలిసి మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ బొల్లారం ఇ రోడ్డు బాలాజీ నగర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ , కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్ , ఎంబిసి చైర్మెన్ జెరిపేటి జైపాల్ లు మన్నే పల్లి సాంబశివరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ముఖ్య అతిథులను మన్నెపల్లి సాంబశివరావు ప్రత్యేకంగా శాలువా లతో సత్కరించి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,కావూరి ప్రసాద్, ఊరిటి వెంకటరావు, సునీత ప్రభాకర్ రెడ్డి,శశిధర్ పట్వారీ,నల్ల మల్ల రమేష్, కొడాలి రవి, సాంబశివ రావు,తాండ్ర రామచందర్ గౌడ్, కవిరాజ్, ,కృష్ణగౌడ్,రాజన్,లక్ష్మీనారాయణ, రాజేంద్రప్రసాదు, అమర్,యలమంచి ఉదయ్ కిరణ్, సత్తి రెడ్డి , పద్మిని ప్రియదర్శిని,రవి గౌడ్, కామినేని శ్రీనివాస్, రమేష్,రెహమాన్,శివ, ప్రభాకర్ గౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..



## న్యూ ఎరా లో సంక్రాంతి సంబరాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: న్యూ ఎరా వివాన్ థ స్కూల్ లో సంక్రాంతి సంబురాలు అంబరని అంటాయి. న్యూ ఎరా వివాన్ థ స్కూల్ శ్రీనివాసనగర్ లో సంక్రాంతి సంబురాలు అంబరని అంటాయి.భోగి మంటలతో, పాల పొంగలి తో, హరిదాసు పాటలతో,వివిధ తరగతి పిల్లలు తమదైనా శైలిలో నృత్యాలు ప్రదర్శనలతో అలరించారు. మరియు స్కూల్ ఆవరణలో మొత్తం సంక్రాంతి శోభా నిండుగా తీసుకొచ్చారు.ఇందులో భాగం గా చీఫ్ గెస్ట్ గా న్యూ ఎరా గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ డా. పి. భూమేశ్వర్రావు, ఎడ్యుకేషనల్ క్వాలిటీ మేనేజర్ గోపాల కృష్ణ, ఎడ్యుకేషనల్ క్వార్డినేటర్ సింధు, ప్రిన్సిపాల్ కే. మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. హారిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు . ఇందులో భాగం గా చీఫ్ గెస్ట్ ఐన డా. పి. భూమేశ్వరావు మాట్లాడుతూ పిల్లలో చదువు ఒక్కటే కాకుండా మానసిక వికాసం పెంచడం కూడా చాలా అవసరం అని, తాము పిల్లలకి చదువు నేర్పించడం లో ఎంత శ్రద్ధ తీసుకుంటామో అలానే పిల్లల మానసిక వికాసం కోసం అంతే శ్రద్ధ చూపుతాం,అలానే మానసిక వికాసం కోసం ఇలాంటి ప్రోగ్రామ్స్ తప్పనిసరి అని కొనిఆడటం జరిగింది.ఇలాంటి సంక్రాంతి పండుగను నిర్వహించినటువంటి ప్రిన్సిపాల్ పి.మురళి కృష్ణ ని, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.హారిక ని, ఉపాధ్యాయులని అభినందించడం జరిగింది.





## గోపాలపురం క్రికెట్ టోర్నమెంట్ లో పోలవరం ఎమ్మెల్యే- చిర్రి



పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గోపాలపురం మండలం వేళ్ల చింతలగూడెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గారు, ఆర్.ఎం ఫౌండేషన్ మధు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యేల క్రికెట్ టోర్నమెంట్ లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక అతిథిగా హాజరై క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు, యువత ప్రతిభకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా మైదానంలోకి దిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతతో కలిసి బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేసి క్రీడాకారుల ఉత్సాహాన్ని మరింత పెంచారు. ఎమ్మెల్యే ఆటతీరును చూసి ప్రేక్షకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది కేవలం పంటల పండుగ మాత్రమే కాకుండా గ్రామీణ సంస్కృతి, ఐక్యత, స్నేహబంధాలను బలోపేతం చేసే మహత్తర పండుగ అని అన్నారు. గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు అలవర్చుతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే, ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కు, ఆర్.ఎం ఫౌండేషన్ మధు ను ప్రత్యేకంగా అభినందిస్తూ, గ్రామీణ యువత కోసం క్రీడా వేదికలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం నియోజకవర్గంలో యువత అభివృద్ధి కోసం క్రీడలు, విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముగింపులో నిర్వాహకులకు, పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ జట్ల సభ్యులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## "ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు, భద్రతే నా జీవిత లక్ష్యం- ఎమ్మెల్యే -చిర్రి



జీలుగుమిల్లి: (నేటి శుభోదయ): పేద ఆడపిల్లల భవిష్యత్తుకు బాట వేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు -- సుకన్య సంరక్షణ యోజన కింద 50 మందికి పోస్టల్ ఖాతాల ప్రారంభం. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు సందర్భంగా మరో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జీలుగుమిల్లి మండలానికి చెందిన పేద కుటుంబాల నుంచి ఎంపిక చేసిన 50 మంది ఆడపిల్లలకు వారి భవిష్యత్తు భద్రత లక్ష్యంగా చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సుకన్య సంరక్షణ యోజన పథకం కింద రూ.10,000 రూపాయలతో 50 పోస్టల్ ఖాతాలు తెరిచే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోస్టల్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన నగదును పోలవరం ఎమ్మెల్యే కుమార్తె చిర్రి కీర్తన చేతుల మీదుగా పోస్టల్ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు, ఆడపిల్లల భవిష్యత్తు రక్షణకు నిదర్శనంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు భద్రతే నా జీవిత లక్ష్యం అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పుట్టినరోజును సేవకు అంకితం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఆడపిల్ల స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి" అని చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా, ఎమ్మెల్యే బాలరాజు సేవా దృక్పథానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి చిర్రి కృష్ణయ్య, సంబంధిత పోస్టల్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజల మధ్యలో మత విద్వేషాలు రెచ్చగొట్టే తీరును అరవింద్ మానుకోవాలి

### రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ: శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక పార్లమెంట్ సభ్యుడు అరవింద్ నిజాం సర్కార్ పేరు వల్లనే నిజామాబాద్ అభివృద్ధి చెందడం లేదు అని,నిజాంసాగర్లో నీళ్లు ఉండడం లేదు అని,నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడిందని చెప్పిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని,గత పాలకులపై విమర్శలు చేయడం కంటే ప్రస్తుతం నిజామాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై మాట్లాడితే ప్రజలు ఆదరిస్తారు అని రాంభూపాల్ అన్నారు.పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ఆయన లెటర్ ప్యాడ్ లో నిజామాబాద్ అని,విజిటింగ్ కార్డు నందు నిజామాబాద్ అని ముద్రించుకుంటూనే ఇప్పుడు నిజామాబాద్ మున్సిపల్ ఎలక్షన్లు వస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ పేరును ఇందూరు అని చెప్తూ ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారు అని రాంభూపాల్ అన్నారు.బీజేపీ నాయకులకు కేవలం ఎన్నికలు ఉన్నప్పుడే నిజామాబాద్ పైన ప్రేమ పుట్టుకువస్తుందని ఎద్దేవ చేశారు.పార్లమెంట్ సభ్యుడిగా ఏడు సంవత్సరాలుగా అరవింద్ పార్లమెంటును ఏ విధంగా గాలికి వదిలేశాడో,అభివృద్ధి పనులను ఏ విధంగా పక్కకు పెట్టడం జరిగిందో,కేంద్ర ప్రభుత్వాలు దేశమంతటా అమలవుతున్న నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంటులో ఎంతవరకు అమలయ్యాయో అరవింద్ సమాధానం చెప్పాలని రాంభూపాల్ డిమాండ్ చేశారు.గత మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా చేస్తానని చెప్పి ఇంతవరకు చేయకుండా అరవింద్ విఫలం అయ్యారని,ఖేలో ఇండియా పథకం ద్వారా నిజామాబాద్ కు ఆట మైదానాలకు నిధులు తీసుకురావడంలో విఫలం అయ్యారని,ముద్ర లోన్స్ ద్వారా యువకులకు ఉపాధి కల్పించే విధంగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీల ఏర్పాటు చేసుకోవడానికి యువకులకు కేంద్రం నుండి లోన్లు ఇప్పించకుండా కేవలం రాజకీయాల కోసం యువతను మతాల పేరుతో రేచ్చగొట్టి ఓట్లు దండుకునే దుర్మార్గపు ఆలోచనలో మీరు ఉన్నారని,నిజామాబాద్ లో వర్షాలు పడితే మోకాళ్ల వరకు నీళ్లు వస్తాయని అరవింద్ మాట్లాడుతూనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కు మాత్రం కేంద్రం నుండి నిధులు తీసుకురావడం లేదు అని,సమస్యలు తెలిసినప్పటికీ వాటికి నిధులు తీసుకురాకుండా కేవలం మాటలు చెబుతూ గెలిచిన తర్వాత అధికారాన్ని ఉపయోగించుకుంటూ బాధ్యత రహితంగా అరవింద్ తిరుగుతున్నాడు అనడానికి ఇదే నిదర్శనం అని,నిజామాబాదులో రింగ్ రోడ్డు నిర్మించడానికి కేంద్రం నుండి అదనంగా ఏమైనా బడ్జెట్ తీసుకువచ్చార అని రాంభూపాల్ ప్రశ్నించారు.రైల్వే ప్రాజెక్టులలో బీదర్ వరకు డబుల్ లైన్ కావాలని అంటూనే,ధర్మాబాద్ నుండి సికింద్రాబాద్ వరకు రైల్వే ప్రాజెక్టులలో కొంచెం కూడా మార్పు తీసుకురాలేదని,పులాంగ్ వాగు కబ్జాకు గురైతున్న సందర్భంలో పార్లమెంట్ సభ్యుడిగా దానిపై కూడా అరవిందుకు చిత్తశుద్ధి లేదు అని,పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న అరవింద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వాక్యాలు చేస్తూ అహంకారపు మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని,పార్లమెంట్ సభ్యుడిగా కేంద్రం నుండి నిజామాబాద్ కు నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి దోహదపడాలి గాని ఇతర పార్టీ నాయకులపై రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఆయన స్థాయికి సరైనది కాదు అని,అరవింద్ మాట్లాడుతున్న అహంకారపు మాటలను జిల్లా ప్రజలందరూ గమనిస్తున్నారని,ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపికి రాష్ట్రంలో మూడో స్థానం కల్పించిన విధంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపికి గుణపాఠం చెబుతూ మూడో స్థానానికి కైవసం చేస్తారని రాంభూపాల్ అన్నారు.అదేవిధంగా సోనియా గాంధీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వలసలు ఆపాలనే ఆలోచనతో 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని,కానీ ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం గాంధీ పేరును రూపుమాపాలనే ఆలోచనతో ఆ పథకాన్ని రద్దు చేసి జి రామ్ జి అని కొత్త పథకాన్ని ప్రారంభించడం జరిగిందని,గతంలో 100 రోజుల ఉపాధి హామీ పనికి సంబంధించిన బడ్జెట్ను పూర్తిగా కేంద్రమే భరించేది అని కానీ ప్రస్తుతం కొత్తగా వచ్చిన పథకం ద్వారా పని దినాల్లో కేంద్ర ప్రభుత్వం 60%,రాష్ట్రాలు 40 శాతం భరించాలని తీసుకురావడం జరిగిందని,తద్వారా రాష్ట్రాలపై అధిక భారం పడుతుందని తెలంగాణ రాష్ట్రం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన బడ్జెట్ను భరించడానికి సిద్ధంగా ఉంది అని కానీ మిగతా రాష్ట్రాలకు ఇది భారంగా అవుతుంది అని,కావున వెంటనే కేంద్ర ప్రభుత్వం తిరిగి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని దీనిపై ప్రతి గ్రామంలో గ్రామ సభలు పెట్టి వ్యతిరేకిస్తామని పేదవాని కడుపు కొట్టిన బిజెపి దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని రాంభూపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,ధర్మ గౌడ్,పత్తి శోభన్,రాజ్ గగన్,అసద్,దత్రిక భాస్కర్,మనోహర్,రాజ్,దిలీప్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వేదికగా భట్టి గర్జన

### కేంద్రానికి షాకిచ్చే డిమాండ్లు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 'ప్రి-బడ్జెట్ల సమావేశంలో ఆయన పాల్గొని తెలంగాణ ప్రభుత్వ విన్నపాలను కేంద్రం ముందుంచారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ద్వారా దీనిని 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందుకు రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ప్రస్తుతం ఉన్న దానికంటే 4 శాతానికి పెంచాలని ఆయన కేంద్రానికి సూచించారు. అలాగే, విద్య , ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్ ఆర్ బి ఎం పరిమితుల నుండి మినహాయించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని భట్టి విక్రమార్క కోరారు. అందులో ముఖ్యమైనవి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల: ఈ పథకాన్ని వెంటనే 'జాతీయ ప్రాజెక్టు'గా గుర్తించి నిధులు కేటాయించాలి. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, ప్రాంతీయ రింగ్ రోడ్ (ఆర్ ఆర్ ఆర్) ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ. 14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ. 45,000 కోట్లు, , మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ. 17,212 కోట్లు కేటాయించాలని విన్నవించారు. తెలంగాణలో విద్యారంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ 119 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను' ఆయన ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఐఐఎం (ఎల్ ఎల్ ఎం) ఏర్పాటును ప్రకటించాలని, అలాగే అన్ని జిల్లాల్లో కేంద్రీయ , జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కోరారు. రవాణా పరంగా పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం ప్రాంతాల్లో నూతన విమానాశ్రయాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర పన్నుల పంపిణీలో రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని భట్టి విక్రమార్క ఈ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించారు. సెస్‌లు, సర్‌ఛార్జీల వల్ల రాష్ట్రాలకు అందాల్సిన 41 శాతం వాటా కాస్తా 30 శాతానికే పరిమితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ. 1.55 లక్షల కోట్ల సర్‌ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలని లేదా వాటిని ప్రాథమిక పన్నుల్లో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకుంటున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని ఆయన కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్రం తెలంగాణ అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తుందని ఆశిస్తున్నట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగాన్ని ముగించారు.

## కమ్యూనిజం ఎక్కడ ఉందనే వారికి ఇదే రుజువు

### సీపీఐ కూనంనేని కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్ల ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలోని ఎస్ఆర్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ మధ్యాహ్నం 3 గంటలకు లక్షలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు వామపక్ష పార్టీల అగ్ర నాయకులు, సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నారని వివరించారు. భారత్‌లో కమ్యూనిజం ఎక్కడ ఉన్నదనే వారికి 'సీపీఐ ఖమ్మం బహిరంగ సభ' ఒక రుజువుగా నిలువనుందన్నారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాల నేపథ్యంలో హైదరాబాద్ జర్నలిస్టులతో శనివారం కూనంనేని సాంబశివరావు ఇష్టాగోష్టిలో మాట్లాడారు. ఖమ్మం బహిరంగ సభకు ఏపీ, కేరళ, తమిళనాడుతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి రానున్నారని, ప్రజలు స్వచ్ఛందంగా రవాణా సౌకర్యాన్ని కల్పించుకుని వస్తున్నారని ఆయన తెలిపారు.

వేల మందితో 'జనసేవాదళ్ కవాతు'

బహిరంగ సభకు ముందు పదివేల మందితో 'జనసేవాదళ్ కవాతు'ను నిర్వహించనున్నామని, ఆ తర్వాత సభ జరుగుతుందని తెలిపారు. మరుసటి రోజు 19వ తేదీన జాతీయ సదస్సును నిర్వహిస్తామని, అలాగే ఈనెల 19, 20, 21న సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గం, కార్యవర్గ, సమితి సమావేశాలను నిర్వహించనున్నట్టు కూనంనేని వివరించారు. కమ్యూనిస్టు సిద్ధాంతానికి భిన్నంగా కాకుండా మారుతున్న కొత్త పద్ధతులు, వివిధ దేశాల పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకుంటూ శ్రీలంక, నేపాల్ ఇలా పలు దేశాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాయని, చిన్నపాటి సమస్యలు వచ్చినా పరిష్కరించుకూంటూ ఐక్యంగా ముందుకు వెళు న్నారని ఆయన వివరించారు. భారతదేశంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పరిస్థితులు, కగార్ ఆపరేషన్, కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ఇలాంటి సందర్భంలో కమ్యూనిస్టు పార్టీలన్నీ కలిస్తే బాగుటుందని అందరూ కోరుకుంటున్నారని, కమ్యూనిస్టు పార్టీలలో ఐక్యత రావాలని చాలా మంది చెబుతున్నారని కూనంనేని సాంబశివ రావు తెలిపారు.

## శ్రీ భాషిత పాఠశాలలో భోగి,సంక్రాంతి,కనుమ సంబరాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 10 నేటి శుభోదయ : ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలోభోగి,సంక్రాంతి,కనుమ పండుగలను సంప్రదాయ బద్ధంగా,గంగిరెద్దు ఆటలతో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పల్లె సంస్కృతి ప్రతి బింబించేలా ప్రత్యేకంగా అలంకరించబడింది.భోగి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా భోగి మంటలు,సంప్రదాయ అలంకరణలు ఏర్పాటు చేశారు.విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి పండుగలకు సంబంధించిన పాటలు,జానపద నృత్యాలు,ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ..భోగి,సంక్రాంతి, కనుమ పండుగల ద్వారా పాతదాన్ని విడిచిపెట్టి కొత్త ఆలోచనలకు స్వాగతం పలికే సందేశాన్ని విద్యార్థులకు అందించామని తెలిపారు.భారతీయ సంస్కృతి,సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే ఈ వేడుకల లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని భోగి వేడుకలను ఆనందోత్సాహాలతో విజయవంతంగా నిర్వహించారు.



## గృహ జ్యోతి పథకానికి మార్పులు చేర్పులకు ఇంకా అందని ప్రభుత్వ ఉత్తర్వులు

నేటి శుభోదయ వికారాబాద్ 10 జనవరి : గృహ జ్యోతి పథకం కొత్త లబ్ధిదారులు మరియు డేటాలో మార్పులు కోరుతున్న వారి ఎదురుచూపులు ఇంకా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ప్రాధాన్యతతో ప్రవేశపెట్టినప్పటికీ, అమలులో స్పష్టత లేకపోవడం వల్ల చట్టపరమైన ప్రక్రియలు నిలిచిపోయినట్లు తలుస్తోంది. మున్సిపల్ అధికారులను సంప్రదించిన లబ్ధిదారులకు ఇప్పటికీ ఒకే ఒక్క సమాధానం వినిపిస్తోంది -- "ఎడిట్ ఆప్షన్ ఇంకా రాలేదు". దాంతో, ఇప్పటికే లబ్ధిని పొందుతున్నవారికే కాకుండా, కొత్తగా ఈ పథకంలో చేరాలనుకునే వారు అసంతృప్తిగా ఉన్నారు. అధికారికంగా ఎలాంటి మార్గదర్శకాలు లేకపోవడం, అలాగే రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు విడుదలవుతుందన్న అనిశ్చితి కారణంగా, ఎడిట్ అవకాశం పండగల తరువాత వస్తుందా లేక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత మళ్ళీ నిరవధికంగా ఆగిపోతుందా అన్న ఆందోళనలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం ఎడిట్ కోసం సాంకేతికంగా సన్నాహాలు చేస్తున్నా, అధికారిక ఉత్తర్వులు లేకపోవడంతో స్థానిక అధికారులు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. పైగా, మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు చేయడం సాధ్యపడదనే నిబంధనల నేపథ్యంలో ప్రజలు ప్రస్తుతం తక్కువ సమయాన్ని ఆసరాగా భావిస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620